# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: శుక్రవారం, 31 మే 2024

సంపుటి: 14, సంచిక: 56, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## జమ్ము-కాశ్మీర్‌లో 22 మంది మృతి

150 అడుగుల లోయలో పడిపోయిన బస్సు

40 మందికి తీవ్ర గాయాలు

02



## చుక్కా రామయ్యను ఆహ్వానించిన రేవంత్



నల్లకుంట మే 30 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు రావాలని కోరుతూ ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్యను ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి. గురువారం మిగతా2లో..

## రాష్ట్ర గీతానికి... అఖిలపక్షం ఆమోదం

రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ గేయం

రెండు వర్షన్లలో రూపొందించిన కవి అందెశ్రీ

లోగోపై అసెంబ్లీలో చర్చిస్తామని ముఖ్యమంత్రి వెల్లడి

అఖిలపక్ష భేటీలో గేయాన్ని ఆలపించిన కీరవాణి బృందం



హైదరాబాద్ మే 30(నిఘా న్యూస్): జయ జయహే తెలంగాణ గేయాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని చెప్పారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన తెలంగాణ ఖ్యాతిని చాటిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకునేలా, అందరి ఆమోదంతో మిగతా2లో..

## చైనాలో మరో కొత్త వైరస్.. !

సోకితే 3 రోజుల్లోనే మృతి

హెబీ మెడికల్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు వెల్లడి

02



# ముగిసిన ఎన్నికల ప్రచారం

## రేపు ఎనిమిది రాష్ట్రాల్లోని 57 నియోజకవర్గాల్లో పోలింగ్

ఎన్నికలు ముగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్ కు అనుమతులు

ఎగ్జిట్ పోల్స్‌పై సర్వత్రా ఉత్కంఠ

చివరి దశ ఎన్నికల్లో 904 మంది అభ్యర్థుల పోటీ

రిజర్వేషన్ల అంశాన్ని లేవనెత్తిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రామమందిరం నినాదంతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బీజేపీ

చివరకు రిజర్వేషన్ల రద్దు అంశం కీలకంగా మారింది





**న్యూఢిల్లీ మే 30(నిఘా న్యూస్):** హెూరాహెూరీగా సాగిన లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. జూన్ 1న 8 రాష్ట్రాల్లోని 57 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. చివరి దశ ఎన్నికల్లో మొత్తం 904 మంది పోటీ పడుతున్నారు. గురువారం సాయంత్రం ప్రచారం ముగిసింది. దీంతో లోక్‌సభ ఎన్నికల అంకంలో ప్రచార పర్వానికి తెరపడినట్లయింది. ఈసారి ఎన్నికల్లో రాజ్యంగం, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల రద్దు అంశం కీలకంగా మారింది. రామ మందిరం నినాదంతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బీజేపీ చివరకు రిజర్వేషన్లు రద్దు చేయం. రాజ్యాంగాన్ని కాపాడుతామని వివరణ ఇచ్చుకునే దిశగా టర్న్ అయ్యింది. రిజర్వేషన్ల రద్దు అంశాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్టమొదట బయట పెట్టారు. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదం వెనుక ఉన్న మతలబును, ఆర్ ఎస్ఎస్ విధానాన్ని ఆధారాలతో బయటపెట్టడంతో ప్రధాని మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా అంతా రిజర్వేషన్ల అంశమే కేంద్రంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని వెంట పెట్టుకొని ప్రచారానికి వెళ్లారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ఇండియా కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. విరీడియా, సర్వే సంస్థలు ఎన్నికల వేళ నిర్వహించిన ఎగ్జిట్ పోల్స్ పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈసీ ఆంక్షల కారణంగా వాటిని ప్రసారం చేయలేదు. బయట పెట్టలేదు. జూన్ 1వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తుది విడుత పోలింగ్ కొనసాగనుంది.సాయంత్రం 6.30 తర్వాత ఎగ్జిట్ పోల్స్ కు ఈసీ అనుమతిం చింది. ఆ రోజు విరీడియా, సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను వెల్లడించ నున్నాయి.


## ఎన్నికల ప్రచారంలో మోడీ ఉల్లంఘనలు

421సార్లు మతపరమైన విభజనవాద వ్యాఖ్యలు

ధ్యానం చేస్తే జ్ఞానం రాదంటూ ఎద్దేవా

జూన్ 4న ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి తీర్పు

మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ మే 30(నిఘా న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాల్లో 421 సార్లు మతపర, విభజనవాద వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. కులమతాల ఆధారంగా ఓట్లు అభ్యర్థించకూడదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘించారన్నారు. అయినా ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలదేన్నారు. తాము కొన్ని సందర్భాల్లో ఫిర్యాదు చేశామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తుదిదశ ప్రచారానికి చివరిరోజైన గురువారం ఆయన దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో విరీడియాతో మాట్లాడారు. జూన్ 4న ప్రత్యామ్నాయ సర్కారు ఏర్పడేలా ప్రజలు తీర్పు ఇస్తారన్న నమ్మకం ఉందని మిగతా2లో..

## హైదరాబాద్ కా షాన్ చార్మినార్

రాజముద్రలో చార్మినార్ తొలగింపు ప్రచారం

చార్మినార్ వద్ద నిరసన తెలిపిన కేటీఆర్



*హైదరాబాద్ మే 30(నిఘా న్యూస్): తెలంగాణ ప్రభుత్వం తల పెట్టిన కొత్తలోగోలో చార్మినార్ తొలగించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ఆందోళనకు దిగారు. పార్టీ శ్రేణులతో కలసి చార్మినార్ వద్దనిరసన చేపట్టారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు పద్మారావు గౌడ్, రాజయ్య, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ నాయకులతో కలిసి చార్మినార్ వద్ద కేటీఆర్ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రగతి కనిపించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల* మిగతా2లో..

## రాష్ట్రంలో లోగో లొల్లి

కెసిఆర్‌ను ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

ఆవిర్భావ వేడుకలకు తప్పకుండా రావాలి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ మే 30 (నిఘా న్యూస్): జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాలని లేఖలో పేర్కొన్నారు. కేసీఆర్ ను స్వయంగా కలిసి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించేందుకు కేసీఆర్ సిబ్బందితో చర్చలు జరుపుతున్నారు. గజ్వేల్ ఫామ్ హౌస్ లో కేసీఆర్ ఉన్నారని సిబ్బంది తెలిపారు. అక్కడకు వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రిక, లేఖను అందించేందుకు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో లోగో లొల్లి ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లోగో మార్పు వ్యవహారానికి రాజకీయ రంగు పులుముకుంది. అది రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ బీఆర్ఎస్ గా మారింది. కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను మిగతా2లో..

## ఫోన్ ట్యాపింగ్‌పై అమిత్ షా కు ఫిర్యాదు

బిఆర్ఎస్ పాలనలోని అవినీతిపై నివేదిక సిద్ధం

కాంగ్రెస్ పాలనలో వారానికో కుంభకోణం

సిబిఐ విచారణ కోరనున్న బిజెపి ఉపాధ్యక్షులు ప్రభాకర్



*న్యూఢిల్లీ మే 30 (నిఘా న్యూస్): రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి వారం ఒక్కొక్క కుంభకోణం బయటకు వస్తోందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన కుట్రలు, కుత్రంతాలు, అవినీతి బయటకు వస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడంతో పాటు, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సివిల్ సప్లయ్ శాఖకు సంబంధించి బియ్యం కొనుగోలు, ధాన్యం కొనుగోలు, అక్రమ నిల్వలు, టెండర్లలో అక్రమాల బాగోతం బయటకు వస్తోందని తెలిపారు. మూడో అతిపెద్ద అంశం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం. అయితే, ఈ* మిగతా2లో..

## జవాన్లను మజ్దూర్‌గా మార్చిన మోడీ

అగ్నివీర్ పథకం రద్దు చేస్తాం

యధావిధిగా జవాన్ల నియామకం

ఒడిషా ప్రచారంలో రాహుల్ వెల్లడి



*భువనేశ్వర్ మే 30 (నిఘా న్యూస్): అగ్నివీర్ పథకంతో జవాన్లను మజ్దూర్‌గా ప్రధాని మోదీ మార్చారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఈ అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని, జవాన్లను మళ్లీ సైనికులుగా మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. దాంతో పాటు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు. పూరీ జగన్నాథుడు* మిగతా2లో..

## హైదరాబాద్ కా షాన్ చార్మినార్



(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపాదన దృష్ట్యా భారాస నేతలు చార్మినార్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. కేసీఆర్ పేరు కనిపించకుండా ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటోంది. రాజకీయ కక్షతోనే మార్పు చేస్తోంది. రాష్ట్ర చిహ్నంలో చార్మినార్‌ను తొలగించడం హైదరాబాదీలను విస్మరించడమే. అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను చేర్చితే అభ్యంతరం లేదు. చిహ్నంలో కాకతీయ తోరణం, చార్మినార్‌ను తొలగించడం మూర్ఖపు నిర్ణయమే కాగలదని విమర్శించారు. హైదరాబాద్ ఐకాన్‌గా చార్మినార్ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. తెలంగాణ ఉద్యమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనలేదు. అందుకే కేసీఆర్ పెట్టిన గుర్తులు మార్చాలని ఆయన చూస్తున్నారు. లోగో మార్పుపై భారాస తరఫున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని కేటీఆర్ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటున్నదని, వాటిని అంగీకరించేది లేదని కేటీఆర్ అన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. పదేండ్లలో సాధించిన ప్రగతిని కాదని కాంగ్రెస్ సర్కార్ మొండి వైఖరి అవలంబిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోగో నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశ పూర్వకంగా రాజముద్రను మారుస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ అంటే అందరికీ గుర్తొచ్చేది చార్మినారని తెలిపారు. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించొద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే మార్పు చేస్తున్నదని తెలిపారు. రాజముద్రను ఇంత అత్యవసరంగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. లోగోలో చార్మినార్‌ను తొలగించడం అంటే హైదరాబాదీలను అవమానించడమేనన్నారు. అధికారిక చిహ్నంలో మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు. అమర వీరుల స్థూపాన్ని రాజముద్రలో పెట్టినంత మాత్రాన. కాంగ్రెస్ పార్టీ వల్ల అమరులైన వారి తల్లిదండ్రులు సంతోష పడరని చెప్పారు. సోనియా గాంధీ బలి దేవత అని చెప్పిన రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ రేపటి రోజున ఎన్ని కార్యక్రమాలు పెట్టినా మర్చిపోలేని విషయం ఏంటంటే వేలాది మంది మృతులకి కారణమైన ఆ పార్టీని ప్రజలు క్షమించరని స్పష్టంచేశారు. ఇకపోతే తెలంగాణ అధికారిక చిహ్నంలో మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. చిహ్నంలో మార్పులు చేర్పులపై కసరత్తులు జరుగుతున్నాయి. ప్రజలు, ప్రజాజీవితం, ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం తదితర అంశాలు ప్రతిబింబించేలా దీనిని రూపొందించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయించింది. అయితే, అంతకుముందున్న చిహ్నంలోని చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తారనే ప్రచారం జరుగుతుండటంతో బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణ చిహ్నం మార్పుపై గురువారం రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు తెలుపుతోంది. హైదరాబాద్ చార్మినార్ దగ్గర జరిగిన నిరసనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర చిహ్నం నుంచి చార్మినార్ ను తొలగించడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. చార్మినార్ దశాబ్దాల తరబడి హైదరాబాద్‌కు ఐకాన్‌గా ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని నగరం గురించి ఎవరైనా ఆలోచిస్తే వారు ప్రపంచ వారసత్వ హోదా పొందేందుకు అన్ని అర్హతలున్న చార్మినార్ గురించి ఆలోచించకుండా ఉండలేరని చెప్పారు. కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పనికిరాని కారణాలను సాకుగా చూపుతూ చార్మినార్‌ను రాష్ట్ర అధికారిక ముద్ర నుంచి తొలగించాలని భావిస్తోందంటూ ఎక్స్ లో రాశారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై అమిత్ షాకు ఫిర్యాదు



(మొదటిపేజీ తరువాయి)

విషయాలపై సీఎం రేవంత్ రెడ్డి మాత్రం నోరు మెదపడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అనేక పాట్లు, ఇక్కట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడారు.

తమ రాజకీయ మైలేజీ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మండిపడ్డారు. రాష్ట్రంలోని పలువురు న్యాయమూర్తులు, రాజకీయ నాయకులు, రియల్టర్లతో పాటు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీకి చెందిన కొంతమంది వ్యక్తుల ఫోన్‌లను ట్యాప్ చేశారని ఆరోపించారు. తన పార్టీలో అసమ్మతి వర్గాలను నియంత్రించేందు కోసం మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించారనే పత్రికల్లోనూ వార్తలు వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అనేక విషయాలు బయటకు వచ్చాయి. నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తన పార్టీలోని హరీశ్ రావు ఫోన్ ను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత వెలుగుచూసిన కుంభకోణాలపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ప్రమేయం ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి సర్కారు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ప్రశ్నించారు. వీటన్నింటిని చూస్తుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు మధ్య అనుబంధం ఉందని సూచిస్తోందన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పౌర సరఫరాల మంత్రిత్వ శాఖలో తాజాగా వెలుగులోకి వచ్చిన కుంభకోణాన్ని ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి వారం కొత్త స్కామ్ వెలుగులోకి వస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో వరి ధాన్యం లిఫ్టింగ్‌లో, నాణ్యమైన బియ్యం కొనుగోలులో పెద్ద ఎత్తున అవకతవకలు, ధాన్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం వల్ల వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్ కేసులపై సిబిఐ విచారణ జరిపించాలని ఆయన కోరారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖలో కుంభకోణం వంటి మూడు ప్రధాన సమస్యలపై బీజేపీ త్వరలో హోంమంత్రి అమిత్ షాతో సమావేశమై నివేదికను సమర్పిస్తుందని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ వెల్లడించారు.

## చుక్కా రామయ్యను ఆహ్వానించిన రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

సాయంత్రం విద్యానగర్ లోని ఆయన ఇంటికి వెళ్లిన సీఎం రేవంత్ ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ శాలువాతో సన్మానం చేశారు.

# రాష్ట్ర గీతానికి... అఖిలపక్షం ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన ఈ గీతాన్ని యథాతథంగా అమోదించినట్లు ప్రకటించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతో పాటు స్వరాలు కూర్చారు. సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో ఉన్న మాజీ ఎంపీలు, ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు





వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండిరటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కీరవాణి సంగీత సారథ్యంలోని యువ గాయనీ గాయకుల బృందం ఆలపించిన ఈ గీతం అందరినీ అలరించింది. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రాష్ట్రానికి సంబంధించిన సంక్షిప్త రూపం టీఎస్ ను టీజీగా మార్చినట్లు సీఎం తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో పాటు అన్ని ప్రభుత్వ సంస్థలు టీజీగా మార్పు చేశామన్నారు. కేబినెట్ లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించటం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయం జరిగిందని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడిరచేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసిన రాష్ట్ర అధికార గీతంపై కాంగ్రెస్, మిత్రపక్ష నేతలు హర్షం వ్యక్తం చేశారు. సచివాలయంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, తెజస నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశయ్యారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కీరవాణి, ఆయన బృందం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. గీతంలో చేసిన మార్పులను కవి అందెశ్రీ వివరించారు. 13 చరణాలతో ఉన్న పూర్తి గీతం నిడివి 13.30 నిమిషాలు ఉంటుందని తెలిపారు. చరణాలు తగ్గించి రెండున్నర నిమిషాలతో రూపొందించిన గీతాన్ని కూడా వినిపించారు. రెండూ బాగున్నాయని నేతలు అన్నారు. మఖ్దూం మొహినుద్దీన్, కొమురం భీం, షేక్ బందగీ వంటి తెలంగాణ యోధుల పేర్లు కూడా ఆ గీతంలో చేర్చాలని నాయకులు సూచించగా.. పరిశీలించాలని కవి అందెశ్రీకి సీఎం సూచించారు. రాష్ట్ర అధికార చిహ్నాన్ని ఇంకా ఖరారు చేయలేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చిహ్నంపై ఎలాంటి భేషజాలు, పంతాలు లేవని చెప్పారు. అందరి సూచనలు తీసుకుంటామని.. అవసరమైతే కేబినెట్, అసెంబ్లీలో చర్చించాకే తుది నిర్ణయం ఉంటుందని తెలిపారు.

# జమ్ము-కాశ్మీర్‌లో 22 మంది మృతి

**150 అడుగుల లోయలో పడిపోయిన బస్సు**

**40 మందికి తీవ్ర గాయాలు**

**జమ్ము-కాశ్మీర్ మే30 (నిఘా న్యూస్):** జమ్ము-కాశ్మీర్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడిరది. ఈ ప్రమాదంలో 22 మంది మృతి చెందగా 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హర్యాణాలోని కురుక్షేత్ర నుంచి ప్రయాణికులను తీసుకెళ్తున్న బస్సు జమ్ములోని అఖ్నూర్ వద్దకు రాగానే అదుపు తప్పి ఒక్కసారిగా లోయలో పడిపోయింది. రోడ్డుపై నుంచి దాదాపు 150 అడుగులో లోయలోకి బస్సు బోల్తా పడిరది. ఈ ప్రమాదం కలిధర్ జిల్లాలో చోటు చేసుకుంది.



ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ నుంచి ప్రయాణికులతో వెళ్తున్న బస్సు జమ్మూలోని అఖ్నూర్ తాండా సమీపంలో ప్రమాదానికి గురైంది. ప్రస్తుతం రెస్క్యూ టీం సహాయక చర్యలు చేపడుతోంది. శివ్ ఖోరీ ప్రాంతానికి యాత్రికులను తీసుకువెళుతుండగా ఈ ప్రమాం చోటు చేసుకుంది. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను జమ్మూలోని అఖ్నూర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ (జిఎంసి) ఆసుపత్రికి తరలించారు. అఖ్నూర్ సబ్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌కు మృతదేహాలను తరలించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. జమ్మూ సమీపంలోని అఖ్నూర్‌లో జరిగిన బస్సు ప్రమాదం పట్ల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్రు ఎక్స్ వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు ట్వీట్ చేశారు. అఖ్నూర్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి పట్ల ప్రధాని మోదీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## జవాన్లను మజ్దూర్‌గా మార్చిన మోడీ



(మొదటిపేజీ తరువాయి)

మోదీకి భక్తుడని.. ఇటీవల ఓ బీజేపీ నేత ప్రకటించడం రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో ఒడిశా ప్రజలను అవమానించారని మండి పడ్డారు. ఒడిశాలోని భద్రక్ లోక్‌సభ పరిధిలోని సిములియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఇవాళ రాహుల్ పాల్గొని.. మాట్లాడారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఆయన మాటిచ్చారు. ఆహార ధాన్యాలపై ఇండియా కూటమి ఎమ్మెస్పీని చట్టబద్ధం చేస్తుందని చెప్పారు. ఒడిశాలో బీజెడీ, బీజేపీ కలిసే పనిచేస్తున్నాయన్న రాహుల్.. కేంద్రం ప్రభుత్వం తనపై 24 పరువు నష్టం, క్రిమినల్ కేసులు పెట్టిందని మండి పడ్డారు. అయినా కాషాయ పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతున్నానని చెప్పారు. ఈ రెండు పార్టీలు పేద ప్రజల కోసం పనిచేయట్లేదని కేవలం ధనవంతుల కోసమే పనిచేస్తున్నాయని మండిపడ్డారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత.. రైతులు, నిరుద్యోగులు, యువకులు, మహిళల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెడతామని రాహుల్ చెప్పారు. ఉపాధి కూలీల రోజు కూలీని రూ.250 నుంచి రూ.400కి పెంచుతామని తెలిపారు.

## రాష్ట్రంలో లోగో లొల్లి

(మొదటిపేజీ తరువాయి)




లోగో నుంచి తొలగించాలని సర్కారు భావిస్తోందని బీఆర్ ఎస్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సచివాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయం జరిగిందని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహాలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు.

# చైనాలో మరో కొత్త వైరస్.. !

**సోకితే 3 రోజుల్లోనే మృతి**

**హెబీ మెడికల్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వెల్లడి**



**న్యూఢిల్లీ మే 30 (నిఘా న్యూస్):** 2020లో కరోనా మహమ్మారి ప్రపంచమంతా వణికించింది. ఈ వైరస్ తో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కొంతమంది శాస్త్రవేత్తలు ముందుకు వచ్చి చైనాలోని వుహాన్ ల్యాబ్ నుండి కరోనా వైరస్ ఉద్భవించిందని చెప్పారు. కాని చైనా మాత్రం ఎలాంటి స్పందన ఇవ్వలేదు. పైగా ఈ విషయం పై ఖండిరచింది కూడా ఇప్పుడిప్పుడే ఈ మహమ్మారి నుంచి బయటపడుతుండగా తాజాగా మరో భయంకరమైన విషయం ప్రజల్లో ఒణుకుపుట్టిస్తోంది. ఇప్పుడు మరోసారి చైనా కొత్త వైరస్‌ను సృష్టించినట్లు తెలుస్తోంది. అవును ప్రపంచాన్ని నాశనం చేసిన కరోనా వైరస్‌కు పుట్టినిల్లు అని చెప్పుకునే చైనాలో మరో వైరస్ గురించి చర్చ మొదలైంది. తాజాగా చైనాలోని హెబీ మెడికల్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు కేవలం మూడు రోజుల్లోనే ఒక వ్యక్తిని చంపగల కొత్త వైరస్‌ను సిద్ధం చేశారు. 'సైన్స్ డైరెక్ట్' మ్యాగజైన్‌లో ప్రచురించిన ఈ పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ఎబోలా వైరస్‌ను అనుకరించేందుకు శాస్త్రవేత్తలు సింథటిక్ వైరస్‌ను ఉపయోగించినట్లు సమాచారం. వ్యాధికారక ప్రభావాలను అధ్యయనం చేసేందుకు హెల్త్‌చైనీస్ శాస్త్రవేత్తలు కొత్త వైరస్ ఎబోలాను సృష్టించినట్లు తెలుస్తోంది. ఎబోలా వైరస్‌ను పోలిన ఈ కొత్త సింథటిక్ వైరస్‌ను ఇటీవల దాదాపు 10 చిట్టెలుకలపై పరీక్షించారు. టీకా వేసిన 3 రోజుల తర్వాత చిట్టెలుకలలో తీవ్రమైన లక్షణాలు కనిపించడం ప్రారంభించాయని నివేదికలు చెబుతున్నాయి. మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా మూడు రోజుల్లోనే మృతి చెందినట్లు సమాచారం. ఈ చిట్టెలుకలు చనిపోయిన తర్వాత, పరిశోధకులు వాటి అవయవాలను పరిశీలించగా వైరస్ ను వాటి శరీరంలోకి పంపించినప్పుడు చిట్టెలుక కళ్లకు ఇన్ఫెక్షన్ సోకిందని, దాని కారణంగా వాటి దృష్టి బలహీనంగా మారిందని గమనించారు. గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, ప్రేగులు, మెదడు వంటి కణజాలాలలో వైరస్ పేరుకుపోతుందని.. ఎబోలా వైరస్ లాగా ఇది శరీరంలోని కణాలకు సోకుతుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ వైరస్ వల్ల ప్రయోజనాలు, ఇంకా ఎలాంటి ప్రాణహాని కలుగుతుందోనని సర్వత్రా తీవ్ర చర్చ మొదలైంది. ఈ భయంకరమైన వైరస్ బారి నుండి విరుగుడు కనిపెట్టేందుకు అగ్రరాజ్య శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే 2014 నుంచి 2016 మధ్యకాలంలో ఆఫ్రికన్ దేశాలలో ఎబోలా వైరస్ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపింది. వైరస్ బారిన పడి వేలాది మంది ప్రాణాలు కల్పోయారు.

# ఎన్నికల ప్రచారంలో మోడీ ఉల్లంఘనలు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. గత 15 రోజుల్లో మోదీ తన ప్రసంగాల్లో 232 సార్లు కాంగ్రెస్ పేరును ప్రస్తావించారు. 758 సార్లు సొంత పేరునే తలుచుకున్నారు. నిరుద్యోగ సమస్య గురించి మాత్రం ఒక్కసారి కూడా మాట్లాడలేదని ప్రధాని ప్రచార తీరును ఖర్గే ఎండగట్టారు. స్పష్టమైన ఆధిక్యంతో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తూ దేశానికి సమ్మిళిత, జాతీయవాద ప్రభుత్వాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి మరోసారి అవకాశమిస్తే ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం ఖాయమనే అభిప్రాయం ప్రజల్లోనూ వ్యక్తమవుతోందన్నారు. గాంధీపై సినిమా తీసేవరకు ఆయన గురించి ప్రపంచానికి పెద్దగా తెలియదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఖర్గే కొట్టిపారేశారు. గాంధీ గురించి బహుశా ఆయన చదివి ఉండకపోవచ్చు. కానీ, మహాత్ముడు ప్రపంచవ్యాప్తంగా తెలుసు. ఐరాస సహా వివిధ ప్రదేశాల్లో బాపూజీ విగ్రహాలు ఉన్నాయి. ఒకవేళ మోదీకి గాంధీ గురించి తెలియకపోతే, రాజ్యాంగం గురించి కూడా పెద్దగా తెలియనట్లే. జూన్ 4 తర్వాత ఎలాగో చాలా ఖాళీ సమయం దొరుకుతుంది. అప్పుడు గాంధీ ఆత్మకథ చదివి, ఆయన గురించి తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి చివరి రోజున కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గాంధీజీపై ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండిరచారు. మహాత్మాగాంధీ గురించి సినిమా చూసిన తర్వాత చాలామంది తెలుసుకున్నారని మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే స్పందిస్తూ ప్రధానమంత్రి చదువుకుని ఉంటే ఇలాంటి మాటలు చెప్పువారు కాదన్నారు. ఆయన ప్రకటన ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. గాంధీ గురించి ప్రధానికి



తెలియకపోతే రాజ్యాంగం గురించి కూడా తెలియదని అన్నారు. జూన్ 4 తర్వాత మోదీకి ఖాళీ సమయం దొరికితే గాంధీ ఆత్మకథ, సత్యంతో నా అనుభవాలు పుస్తకాలను తప్పక చదవాలన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ రాజకీయాలు ద్వేషంతో నిండిపోయాయని ఖర్గే విమర్శించారు. ఈ ఎన్నికలు చిరకాలం గుర్తుండిపోతాయని ఖర్గే పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు కుల, మతాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి ఓట్లు వేశారన్నారు. మోదీ మాయమాటలను దేశ ప్రజలు నమ్మలేదన్నారు. జూన్4 తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం రాబోతుందని ఖర్గే తెలిపారు. కన్యాకుమారిలో ప్రధాని మోదీ ధ్యానం చేయడానికి వెళ్లడంపై ఖర్గే ఘాటుగా స్పందించారు. వివేకానంద కేంద్రంలో ధ్యానం చేయడం వల్లనో, గంగలో స్నానం చేయడం వల్లనో విజ్ఞానం లభించదని, చదువుకోవడం ద్వారా జ్ఞానం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను మతంతో ముడిపెట్టి బీజేపీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించిందని ఖర్గే పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింప చేశారన్నారు. మోదీ ప్రభుత్వం నియంతృత్వం వైపు వెళుతోందని, ఈ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తుందని ఖర్గే విమర్శించారు.

## ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే బండారి



**రామంతపూర్, మే 30 (నిఘా న్యూస్):** రామాంతపూర్ డివిజన్, బాలాజీ నగర్ కు చెందిన మల్లేష్ యాదవ్ కు మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షా 50 వేలు రూపాయలు మంజూరయ్యాయి. ఈ మొత్తానికి సంబంధించిన ఎల్‌వోసీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి బాధితునికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయ నిధికి పేదలు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వెంటనే మంజూరు చేస్తూ సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియొజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు బొసాని పవన్ కుమార్ షేక్ చాంద్ పాషా సూరం శంకర్, పాపి రెడ్డి, అనంద్ టోనీ తదితరులు పాల్గోన్నారు.

## ఫార్ములా-ఇ రేసింగ్ విజేతగా ఎవాన్స్ క్యాసిడీ



**హైదరాబాద్, మే 30 (నిఘా న్యూస్):** ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా–ఇ వరల్డ్ ఛాంపియన్‌షిప్ రౌండ్ 11లో జాగ్వార్ టిసిఎస్ రేసింగ్ లో ఎవాన్స్ క్యాసిడీ విజయాన్ని చేజిక్కించుకున్నట్లు ఫార్ములా–ఇ రేసింగ్ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రిడ్‌లో ఎవాన్స్ ల్యాప్–7 ద్వారా ముందు స్థానానికి చేరుకున్నట్లు తెలిపారు. పోల్‌సిటర్ జీన్–ఎరిక్ వెర్గ్నే(డీఎస్ పెన్ సిక్) నిస్సాన్ ఆలివర్ రోలాండ్‌లను అధిగమించి, ఎవాన్స్ పోర్షెస్ ఆఫ్ వెర్లీన్ ఆంటోనియో ఫెలిక్స్ డా కోస్టా రెండింటినీ తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఛాంపియన్ జేక్ డెన్నిస్(ఆండ్రెట్టి ఫార్ములా ఈ టీమ్) క్లుప్తంగా లీడ్ గ్రూప్‌లో చేరారని చెప్పారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



**చిలుకానగర్, మే 30 (నిఘా న్యూస్):** సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ చిల్కానగర్ లో సిఐటి జెండాను ఉప్పల్ సర్కిల్ సిఐటియు కార్యదర్శి జి.వెంకన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జె.వెంకన్న మాట్లాడుతూ 1970 మే 30వ తేదీన సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు ఏర్పడిందని సిఐటియు ఏర్పడి 54 సంవత్సరాల కాలంలో కార్మికులకు అనేక చట్టాలను, రాయితీ లను సాధించిందని. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం లౌకిక విధానాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, కించపరిచే విధంగా పరిపాలన సాగిస్తుందని ఈ దేశంలో ఉన్న కార్మికులు, ఉద్యోగులు వ్యవసాయ కార్మికులు, రైతులు పేదల మీద నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఈ దాడులకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మికులకు రాజ్యాధికారం రావాలని ప్రజా పోరాటాలు ద్వారానే కార్మిక చట్టాలను అమలు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేష్, శివ, శేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఆర్ ను కలిసిన ఎండి మిస్కిన్



**తుక్కుగూడ, మే 30 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నా లక్ష్మారెడ్డీని తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ మీస్కీన్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కిచ్చన్న లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, విద్యా కమిటీ చైర్మన్ గోల్కొండ శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నీగోళ్ళ బాలరాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షఫీయుద్దీన్, నాయకులు కడల జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గుర్తుల మార్పు తుగ్లక్ చర్య



**వలిగొండ, మే 30 (నిఘా న్యూస్):** ప్రభుత్వం మారగానే ప్రభుత్వ చిహన్నల మార్చడం తుగ్లక్ చర్య అని కాంగ్రెస్ పై బీఆర్ఎస్ సీనియర్ నేత నిమ్మల శ్రీనివాస్ అగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల జీవితంలో మార్పు తెస్తానని అధికారం అస్తగతం చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ గుర్తులు మార్చడం విడ్డూరమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ చిహన్నల మార్చి తెలంగాణ చరిత్ర ఆనవాలను తుడిచివేసే పనిలో పడటం తన వివేకానికి మూర?త్వానికి మరుగుజ్జు మనస్తత్వానికి పరాకాష్ట అని స్పష్టం చేశారు ఇలాంటి దుర్బుద్ధి ఆలోచనలు పై మన సీఎం వెంటనే వెనక్కి తగ్గాలని కోరారు.

# ఉస్మాన్ నగర్ ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు



**పహాడీషరీఫ్, మే 30 (నిఘా న్యూస్):** ఉస్మాన్ నగర్ తదితర బస్తిల ప్రజలకు రెవన్యూ, మున్సిపాలిటి అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని జల్ పల్లి మున్సిపాలిటి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలోని బుర్హాన్ ఖాన్ చెరువు పరిధిలో ముంపుకు గురయే ఉస్మాన్ నగర్ తదితర బస్తిల లలో గురువారం జల్ పల్లి మున్సిపాలిటి అధికారులు సిబ్బంది ఉస్మాన్ నగర్ తదితర బస్తిలలో ఇంటింటికి వెళ్లి ఇళ్ల పై మార్కింగ్ చేస్తున్నారని స్థానికులు మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించారన్నారు., పి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలపై బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి ఉస్మాన్ నగర్ కు వెళ్లి ఇళ్ల పై మార్కింగ్ చేస్తున్న మున్సిపాలిటి సిబ్బందికి వెంటనే ఇక్కడి నుంచి వెళ్లి పోవాలని ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి కి సమాచారం ఇచ్చి ఇక్కడికి రావాలని అనవసరంగా ఇక్కడి ప్రజలకు ఇబ్బందులు కల్గించవద్దని అధికారులకు సూచించామన్నారు. రెండు సంవత్సరాలు క్రితం ఉస్మాన్ నగర్ తదితర బస్తిలు ముంపునకు గురైతే ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోని వెళ్లి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ముంపు భాదితులకు మూడు పూటలు భోజనం, పాలు, వైద్య సౌకర్యం, ఆశ్రయం కల్పించడం జరిగిందన్నారు. చెరువు నుంచి నీరు తొలగించడానికి కోటి రూపాయలు నిధులతో బుర్హాన్ ఖాన్ చెరువు అలుగు వద్ద గల తూము నుంచి సాలె బామ్ బావి వరకు పైప్ లైన్ వేసి చెరువులో నీరు నిలువకుండా ఆ పైప్ లైన్ ద్వారా నీటిని తొలగించారని గుర్తు చేశారు. ఉస్మాన్ నగర్ తదితర బస్తి వాసులు పుకార్లు నమ్మవద్దని ఎవరైనా అధికారులు వచ్చి ఇబ్బందులకు గురిచేస్తే స్థానిక బిఆర్ఎస్ నాయకులకు గాని లేదా సబితా ఇంద్రారెడ్డికి సమాచారం ఇవ్వాలని షర్ఫుద్దీన్ హమేద్ కోరారు. ఉస్మాన్ నగర్ తదితర బస్తిల ప్రజలకు రెవన్యూ, మున్సిపాలిటి అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడు తామన్నారు.

# బ్రహ్మపురి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్



**నాచారం, మే 30 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ బ్రహ్మపురి కాలనీవాసుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని మల్లాపూర్ 5 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ పేర్కొన్నారు. బస్తీ పర్యటనలో భాగంగా గురువారం బ్రహ్మపురి కాలనీలో కాలనీప్రతినిధులు, మున్సిపల్ ఏఈ తో కలిసి పర్యటించారు. కాలనీవాసులు మంచినీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రోడ్లపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ వ్యవస్థను అధికారులకు స్వయంగా చూపించారు. బస్తీ వాసులు పడుతున్న ఇబ్బందులను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మున్సిపల్ ఏఈ నాలుగు రోజుల్లో బ్రహ్మపురి కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తానని కాలనీవాసులకు ఆయనకు హామీ ఇచ్చారు. బ్రహ్మపురి కాలనీ వాసుల సమస్యలను తెలుసుకునేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ అధికారులకు కప్పర సాయికిరణ్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలు తన దృష్టికి తీసుకువస్తున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కాలనీలో పర్యటించాలని తాను చేస్తున్న విజ్ఞప్తులకు అధికారులు స్పందించి బస్తీల్లో తనతో పాటు పర్యటిస్తూ సమస్యలను తెలుసుకొని పనులను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మపురి కాలనీ అధ్యక్షులు, కాలనీ ప్రతినిధులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేస్తే జరిమానాలు తప్పవు

### ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి.ఆంజనేయులు




**ఉప్పల్, మే 30 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఇంటి నిర్మాణ వ్యర్థాలు బాధ్యత రహితంగా ఎక్కడపడితే అక్కడ ఇంటి యజమానులు పడవేస్తున్నందున జి.హెచ్.ఎం.సి ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి.ఆంజనేయులు ఇంటి యజమానులకు మరియు ఇంటి వ్యర్థాలు పడవేసే వాహనదారులకు అవగాహన కల్పించుటకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు తో పాటు సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఫ్లెక్సీ బోర్డులను దేవేందర్ నగర్ రోడ్డు నుండి రామంతపూర్ అలీ కేఫ్ నాలా రోడ్డు ప్రక్కల డెమోలిషన్ అండ్ కన్స్ట్రక్షన్ వేస్ట్ వేయుటకు అవకాశం ఉన్న స్థలాలలో ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాలలో జి.హెచ్.ఎం.సి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి 24 గంటలు నిఘా ఏర్పాటు చేశారు. సిబ్బంది దృష్టిలోకి వచ్చిన ఎవరైనా వాహనదారు నిబంధనలకు విరుద్ధంగా పడవేసిన ఎడల వారిని మొదటిసారి పట్టుకొని వారికి 25 వేల రూపాయలు, రెండవసారి రూ.50 వేలు మూడవసారి లక్ష రూపాయలు జరిమానా విధించడంతోపాటు, క్రిమినల్ కేసు ఫైల్ చేస్తామని హెచ్చరించారు. ఇంటి యజమానులు కన్స్ట్రక్షన్ అండ్ డెమోలిషన్వేస్ట్ మెటీరియల్ దేవేందర్ నగర్ రోడ్డులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కన్స్ట్రక్షన్ అండ్ డెమోలేషన్ సెకండరీ కలెక్షన్ పాయింట్ (ఎస్ సి టి పి) యందు రాంకీ సంస్థ అండర్ జి.హెచ్.ఎం.సి తో ఏర్పాటు చేసి ఒక మెట్రిక్ టన్ కు నిర్ణయించిన రేటు175 రూపాయలు ప్రకారం ఒక మినీ టిప్పర్ కు 350 రూపాయల చొప్పున రుసుము చెల్లించి అధికారికంగా ఇక్కడ డెమోలిషన్ అండ్ కన్స్ట్రక్షన్ వేస్ట్ వేయవచ్చునని తెలిపారు. మీ ఇంటి వ్యర్థాలను నేరుగా మీ ఇంటి వద్దకే వచ్చి మీ యొక్క కన్స్ట్రక్షన్ అండ్ డెమోషన్ వేస్ట్ కలెక్ట్ చేయుటకు ఆన్లైన్ సౌకర్యం ఉందని, ఇందుకు ఒక టన్నుకు 407 రూపాయల 40 పైసల చొప్పున చెల్లించవలసి ఉంటుందని వివరించారు. ఇంటి యజమానులు 18001201159, వాట్సాప్ నంబర్ 9100927073 నెంబర్లలో సంప్రదించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. నిబంధనలను అందరూ పాటించి జి.హెచ్.ఎం.సిఉప్పల్ సర్కిల్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలి

### సిఐటియు ఆవిర్భావ దినోత్సవంలో వక్తల పిలుపు



**ఎచ్చెర్ల, మే 30 (నిఘా న్యూస్):** ఉద్యోగులు, కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు పిలుపునిచ్చారు. సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం ఎచ్చెర్ల మండల కేంద్రం నాగార్జున అగ్రికం పరిశ్రమల వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు మాట్లాడుతూ 1970 మే30వ తేదీన ఐక్యత పోరాటం అనే నినాదంతో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులందరినీ ఐక్యం చేయడం ద్వారా కార్మికవర్గం అనేక హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా రైల్వే ఉద్యోగుల చేపట్టిన సమ్మె సిఐటియు అండగా నిలిచిందన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులతో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్మికవర్గం ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసేందుకు పాలకులు లేబర్ కోడ్స్ ను తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు చేస్తున్న ప్రయత్నానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీబీసీఎల్ హమాలిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.బంగార్రాజు, టి.రామారావు, జి.శ్రీనివాసరావు, నాగార్జున అగ్రికం కార్మిక సంఘాల నాయకులు వై.గోపాలుడు, ఎచ్చెర్ల.రాజు ఎల్.రామప్పడు మాన్యం.రమణ, పి.సుధాకర్ బాబు, పి.నాగేశ్వరరావు, చిక్కాల.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఉన్న పత్తి విత్తనాలు

### రాయితీపై పచ్చి రొట్టె విత్తనాల సరఫరా
### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి, మే 30 (నిఘా న్యూస్):** జిల్లాల్లోని రైతులకు సకాలంలో విత్తనాలు సరఫరా చేయుటకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ పత్తి సాగు 3.6 లక్షల ఎకరాల్లో పత్తి పంటను రైతులు వేస్తున్నారని ఇందుకు 7.6 లక్షల పత్తి విత్తనాల ప్యాకెట్స్ అవసరం ఉందని అన్నారు. నేటి వరకు 3,76,422 పత్తి ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 85,142 ప్యాకెట్లు రైతులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు సరిపడ విత్తనాలు ముడు నాలుగు రోజులలో అన్ని డీలర్ షాపులలో అందుభాటులోకి రానున్నవని పేర్కొన్నారు. అధిక ధరలకు అమ్మితే వ్యవసాయ శాఖ అధికారులకు తెలుపాలని పేర్కొన్నారు. జిల్లాల్లో వానాకాలం సీజన్ కు 5881 క్వింటాల్ జిలుగు జనుము విత్తనాలు కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం 2217 క్వింటాళ్ల జిలుగు విత్తనాలు 1881 క్వింటాల్ జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 55 సెంటర్లలో విత్తనాలు కొనుగోలు చేసుకోవచ్చునని తెలిపారు. వానాకాలం పంటలకు సంబంధించిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలక్టర్ మాధురి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యవర్గ సభ్యులుగా బొడిగె ఆనంద్ గౌడ్



**వలిగొండ, మే 30 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బొడిగె ఆనంద్ గౌడ్ ను యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించారు. ఈసందర్భంగా బొడిగె ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ నన్ను జిల్లా కార్యవర్గ సభ్యులు గా నియమించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి నా వంతుగా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. సహకరించిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య, మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.

## బండి జయమ్మకు టిడిపి నివాళి

### తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.వాసిరెడ్డి రామనాథం



**మధిర, మే 30 (నిఘా న్యూస్):** టీడీపీ కుటుంబ సభ్యురాలు బండి జయమ్మ మృతి బాధాకరం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. మండల పరిధి అల్లినాగారం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ బండి రత్తయ్య భార్య జయమ్మ(85) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. బండి జయమ్మ మృతి చెందారని వార్త తెలిసిన వెంటనే డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అల్లినాగారం గ్రామానికి చేరుకొని జయమ్మ పార్దేవ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ హయాం నుండి తెలుగుదేశం నిర్వహించే ప్రతి కార్యక్రమానికి బండి రత్తయ్య కుటుంబం నుంచి హాజరయ్యే వారన్నారు. కుటుంబ సభ్యులకు రామనాథం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## తోట ముత్యాలమ్మ గుడిలో..

### అమ్మవారి ఆశీస్సులు కోరిన సునీత రెడ్డి



**అల్వాల్, మే 30 (నిఘా న్యూస్):** మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజక వర్గంలో కాంగ్రెస్ ఘన విజయం తథ్యమని ఆ పార్టీ అభ్యర్థిని పట్నం సునీతా రెడ్డి అన్నారు. ఆమె భారీ మెజారిటీతో విజయం సాధించాలని కోరుతూ అల్వాల్ సొసైటీ మాజీ ఛైర్మన్ తోట దశ్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అల్వాల్ తోట ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్నం సునీత రెడ్డి హజరై, అమ్మ వారికి వెయ్యి నూట పద హారు కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జూన్ 4 వ తేదీన ఎన్నికల ఫలితాలు రానుండటంతో అమ్మ వారి ఆశీస్సులు కోసం వచ్చినట్లు చెప్పారు. అమ్మవారి దీవెనలు, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల ఆదరణ, ఆశీస్సులతో తన గెలుపు ఖాయమని సునీత మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, నర సింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, కిషన్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, జీడి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు వాహనాలు కండిషన్ లో ఉండాలి



**నారాయణపేట, మే 30 (నిఘా న్యూస్):** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం జిల్లా పోలిసు హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్లో పోలీస్ వాహనాలను పరిశీలించి వాహనాల మెయింటెనెన్స్ గురించి అడిగి తెలుసుకొని వాహనాలు ప్రతిరోజు శుభ్రపరస్తు కండిషన్ లో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులకు వాహనాల ప్రాధాన్యత ఎంతో అవసరం ఉంటుందని పోలీస్ వాహనాలను ఏప్పుడు అందుబాటులో, కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. వాహనాలకు ఏలాంటి రిపేరు ఉన్నా వెంటనే చేయించాలని ఎం టి ఓ శివ శంకర్ కు సూచించారు. అలాగే ప్రతిరోజు వాహనాలను సర్వీసింగ్ చేస్తూ శుభ్రపరుస్తూ సమయానుకూలంగా ఆయిల్ సర్వీసింగ్ చేయించాలని, రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించే పెట్రోలింగ్ వాహనాలను నిరంతరం తిరిగేలా చూడాలని వాటికి జిపిఎస్ కనెక్ట్ చేసి ప్రతిరోజు సమయానుకూలంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారా లేవా అని చెక్ చేయాలని సూచించారు.

## ఉత్తమ బోధనతోనే పాఠశాలకు గుర్తింపు

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



**అల్వాల్, మే 30 (నిఘా న్యూస్):** ఉత్తమ విద్యా బోధనతోనే పాఠశాలలకు మంచి ఫలితాలు వస్తా యని, తద్వారా ఆ పాఠశాలకు గుర్తింపు,ఆదరణ లభిస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంప ల్లి హన్మంతరావు అన్నారు. గురువారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐ రిజ్ గ్లోబల్ స్కూల్ ను ఆయన ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న 'ఐ రిజ్ గ్లోబల్ స్కూల్' స్కూల్ యజమాన్యం అల్వాల్ పరిసర ప్రాంతాలలో విద్యాభివృద్ధి కోసం ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ స్కూల్ మరింత వృద్ధిలోకి రావాల ని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేణు గోపాలాచారి, మచ్చ బొల్లారం డివిజన్ కార్పొ రేటర్ రాజ్ జితేంద్రనాథ్, స్కూల్ డైరెక్టర్ నచికేత్ రిషిత రుమాల, బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీను గౌడ్ తదితరు లు పాల్గొన్నారు.

## నేరెళ్లను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు



**వేములవాడ, మే 30 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణానికి చెందిన నేరెళ్ళ రాజు గౌడ్ అనారోగ్యంతో ఉండగా, అతనిని పరామర్శించి ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కూరగాయల శేఖర్,మధు, గుడిసె కుమార్,రవి,ఆంజనేయులు, మహేష్,విజయ్ యాదవ్, అజీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పెవిలియన్ గ్రౌండ్ లో ఉచిత కరాటే శిక్షణ

**కరాటే కోచ్ ఎం.సాయిరేఖ**



**ఖమ్మం, టౌన్ మే 30 (నిఘా న్యూస్):** ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం పెవిలియన్ గ్రౌండ్ నందు ఉచిత కరాటే ప్రాక్టీస్ ను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ కోచ్ సాయిరేఖ బ్లాక్ బెల్ట్ కోరారు. పెవిలియన్ గ్రౌండ్ నందు ఉచిత కరాటే ప్రాక్టీస్ ను అనేక రోజులుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత సమ్మర్ క్యాంప్ లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ లు అందజేయడం జరుగుతుందని కోచ్ సాయిరేఖ తెలిపారు. ఆడపిల్లలు ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత కరాటే కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ ట్రైనర్ ఎం.బాబు, కోచ్ షేక్ షాకిరా, కరాటే నేర్చుకుంటున్న వారిలో తోటపల్లి కాశ్వీ డి.జాన్సీ, కె.ఆశ్వీత, యు.రామకృష్ణ, కె.హర్ష, డి.సంగీత, వి.రుషీక, పి.సత్యకావలి,యం.వాహిణి వాసిని, యం.నిహారిక, యస్.డి.అలీషా, యస్.డి.అలీనా, యస్.డి. అలీఫా, ఆర్.ప్రసన్న ఆర్.వరుణ్, పి.యుగేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ స్థంభం

**కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి**



**కీసర, మే 30 (నిఘా న్యూస్):** ఈస్ట్ గాంధీనగర్ కాలనీ లోనీ రోడ్ నెంబర్ 10,రోడ్ నెంబర్ 4 కలిసి చోట విద్యుత్ స్తంభం క్రాక్స్ వచ్చి పూర్తిగా వంగి పోయింది. ఈ వర్షాకాలంలో గాలి దుమారాలకు ఎప్పుడైనా పడిపోవచ్చు అని స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కీసర - ఘట్కేసర్ కీసర రోడ్లను కలిపే ఎల్ ఆకారపు రోడ్ నిత్యం రద్దీగా ఉంటుంది. అలాగే అదే పాయింట్ లో 11 కెవిఏ లైన్ కూడా ఉంది కాబట్టి ఎప్పుడైనా ప్రమాదం జరిగితే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది. కావున ఈ స్తంభం స్థానంలో వెంటనే కొత్త స్తంభాన్ని వేసి ప్రమాదాన్ని నివారించగలరని కోరుతూ అలాగే 15వ వార్డు పరిధిలో నీ ప్రశాంత్ నగర్,సాయి కృపా,సాయి మహిమ, గాంధీ నగర్ ఫేస్- 2,సాయి బాబా కాలనీలలో విద్యుత్ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్ చేయించాలని కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ గాంధీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వంకోజూ శ్రవణ్ కుమార్, కమిటీ సభ్యులు కే. సుదర్శన్, లక్షణ నాయక్ లు నాగారం ఏఈ నీ కలిసి అర్జి ఇవ్వటం జరిగింది. అంతరం ఏఈ కామేశ్వర రావు సానుకూలంగా స్పందించి, త్వరలోనే స్తంభం మార్చుతామని హమీ ఇచ్చారు.

## ఆర్టీసీ డిపోలో హెల్త్ ఛాలెంజ్ ప్రారంభం



**మేడ్చల్, మే 30 (నిఘా న్యూస్):** టీజీఎస్ ఆర్టీసీ వి.సి. సజ్జనార్ ఆదేశానుసారం మేడ్చల్ డిపోలోని ప్రతి ఉద్యోగికి ఆరోగ్య పరీక్షలను వారం రోజులపాటు నిర్వహిస్తారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ -2 కార్యక్రమాన్నిమేడ్చల్ డిపో మేనేజర్ ఎ.సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, కాల్ హెల్త్ సిబ్బంది, మేడ్చల్ డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాచారంలో సిఐటియు ఆవిర్భావ వేడుకలు



**నాచారం, మే 30 (నిఘా న్యూస్):** సిఐటియు ఆవిర్భావం సందర్భంగా నాచారం పారిశ్రామిక వాడలోని సిఐటియు ఆధ్వర్యంలో పి. గణేష్ సిఐటియు కార్యదర్శి కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెడ్డేవల్ యునైటెడ్ స్పీడ్స్ కంపెనీ వద్ద జెండా ఆవిష్కరణ ఉద్దేశించి గణేష్ మాట్లాడుతూ సిఐటియు 1970 మే 30 వ తారీఖు రోజున కలకత్తా నగరంలోని ఆవిర్భావం జరిగింది దీని మొట్టమొదటిగా, జ్యోతి బసు మాజీ ముఖ్యమంత్రి పశ్చిమబెంగాల్ బీటీ రణదివే ఆవిర్భావం చేయడం జరిగింది చిన్న సంఘంగా ప్రారంభమై నేడు దేశంలో అతిపెద్ద సంఘంగా ఆవిర్భవించి కార్మికుల పక్షపాతిగా కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటాలే మార్గమని చెప్తూ కార్మిక పక్షాల నిరంతరం కొట్లాడుతూ యజమానులకు కంటగింపు సంఘంగా గుర్తింపు పొందడం జరిగింది. ప్రవేట్ పరిశ్రమల్లో కార్మికులకు నిజమైన వేతనాలు రావడం లేదు. వారి సౌకర్యాలు గాని ప్రవేట్ సెక్టార్ లో నిత్యం కార్మికులను అంటిపెట్టుకొని యజమానులకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం చేస్తూ కార్మికులకు న్యాయమైన కోరికలు సాధించే విధంగా హక్కులను కాపాడే విధంగా దేశవ్యాప్తంగా ఇతర సంఘాలను కలుపుకొని సమ్మెలు చేసిన చరిత్ర సిఐటియు కార్మిక సంఘానికి ఉన్నదని తెలిపారు. కార్మిక చట్టాలను మార్చే క్రమంలో కార్మిక సంఘాల అందర్నీ కలుపుకొని సిఐటియు నాయకత్వంలో పార్లమెంటు ముట్టడి కార్యక్రమాలు అనేక సందర్భాల్లో నిర్వహించారు. పెట్టుబడుదారులకు వ్యతిరేకంగా నిలబడే సంఘం ఏదన్నా ఉంది అంటే సిఐటియు మాత్రమే అన్నారు. పరిశ్రమల్లో కార్మికులకు వేతనాలు పెంచడంలో గాని చారిత్రక వేతన ఒప్పందం చేయడంలో గాని అనేక కార్మికులు ఏకం చేసి అనేక సమ్మెలు నడిపినటు వంటి చరిత్ర సిఐటియు ఉంది అనేక సందర్భాల్లో సఫలమైన సందర్భాలు కూడా ఎక్కువగా ఉన్నటువంటి పరిస్థితి సీఐటీయు లక్ష్యం కార్మిక రాజ్య స్థాపన మాత్రమే అని కార్మికులు కర్షకులు ఐక్యంగా ఉండాలని రైతు చట్టాలను వ్యతిరేకించిన సంఘంగా మొట్టమొదటిగా సిఐటియు పోరాటం జరిపిందని అన్నారు. రైతు వ్యవసాయ కార్మిక వ్యవసాయ కార్మికులు పారిశ్రామిక కార్మికులు వీరందరినీ ఐక్యం చేసి రైతు చట్టాల్ని వెనక్కి కొట్టిన సంఘం సిఐటియు మాత్రమే కేవలం కార్మికుల రాజ్యం వచ్చినప్పుడు మాత్రమే కార్మికులకు నిజమైన వేతనాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అబ్దుల్లా రాజకుమార్ ప్రకాష్, శ్రీహరి శ్రీకాంత్ తిరుపతి రెడ్డి, గౌడ్,పరమేష్, శ్రీనివాస్ రెడ్డి రాజేశ్వర్ వెంకట్ నారాయణ రెడ్డి సంతోష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అంటేనే చార్మినార్ గుర్తుకు వస్తుంది

- **తెలంగాణ రాజ ముద్రలో కాకతీయ కళా తోరణం,**
- **చార్మినార్ లను తొలగించటం సరికాదు**



**షాద్ నగర్, మే 30 (నిఘా న్యూస్):** తెలంగాణ రాజముద్ర నుంచి కాకతీయుల కళాతోరణం, చార్మినార్‌లను తీసివేయాలనే ప్రభుత్వ నిర్ణయం సరికాదు అని పినపాక ప్రభాకర్ అన్నారు. గొప్ప చరిత్ర ఉన్న చిహ్నం కళాతోరణం అని, ఒకప్పుడు వరంగల్ ప్రాంతాన్ని పాలించిన కాకతీయులు ఈ ప్రాంతం సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటును అందించించారనీ, ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన కాకతీయలకు గుర్తింపుగా కళాతోరణం నిలిచింది అని, కాకతీయుల పాలనావైభవాన్ని చాటిచెప్పే చిహ్నం. అంతేకాక సుమారు 200 ఏండ్లు పాలించిన కాకతీయులు నిర్మించిన గొలుసుకట్టు చెరువులు, చారిత్రక కట్టడాలు, దేవాలయాల ఘన చరిత్ర, పాలన వైభవం అంతా కళాతోరణంలో పూసగుచ్చినట్టుగా ఉన్నది. ఓరుగల్లు చారిత్రక ప్రాధాన్యానికి కళాతోరణం చిహ్నంగా నిలిచింది అని అన్నారు. కళాతోరణం తొలగింపుతో ఓరుగల్లుకు ఉన్న గొప్ప చారిత్రిక గుర్తింపు మాయం కావడంతోపాటు ప్రాధాన్యత తగ్గుతుందని, అలానే హైదరాబాద్ అంటే నే చార్మినార్ అని గుర్తుకొస్తుంది అని, గతంలో చార్మినార్ కు 400 ఏండ్లు నిండిన సందర్భంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలు చేసింది. ఎంతో ఘన చరిత్ర ఉన్న కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్ లను రాజముద్ర నుంచి తొలగించే ప్రభుత్వ నిర్ణయాలు ఉపసంహరించు కోవాలని కోరారు. ఒకవేళ ప్రభుత్వం అమరవీరుల స్థూపం బతకమ్మ పేట్టాలనుకుంటే ఉన్న వాటిని తీయకుండా పెట్టవచ్చు ఎవరికి అభ్యంతరం ఉండదు. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడూ ప్రజల ఆమోదోగ్యంగానే ఉండాలె తప్ప ప్రజా వ్యతిరేకంగా ఉండకూడదు అన్నారు.

# గుర్రంకొండ పాఠశాలలో ఖేలో ఇండియా కేంద్రం



**గుర్రంకొండ/అన్నమయ్య, జిల్లా మే 30 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం, గుర్రంకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖేలో ఇండియా ఫెన్సింగ్ కేంద్రంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కేంద్రాన్ని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ హిమబిందు గురువారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో పాఠశాలలో జరుగుతున్నటువంటి కత్తిసాము (ఫెన్సింగ్) శిక్షణ కార్యక్రమాలను పరిశీలించి వివిధ సూచనలు చేశారు. అదేవిధంగా ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో జాతీయస్థాయిలో జరిగిన పోటీలలో రెడ్డి రమ్య, పవన్ కుమార్ లు రాష్ట్రస్థాయిలో నంద్యాలలో జరిగిన ఫెన్సింగ్ పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనిపించిన గోవర్ధన్, పవన్ కుమార్ లను అభినందించి వారికి సర్టిఫికెట్లు బహుకరించడం అయినది. ఈ పాఠశాల ఖేలో ఇండియా ఫెన్సింగ్ క్రీడా కేంద్రంగా ఎంపిక కావడం ఇక్కడ విద్యార్థులకు అదృష్టమని అన్నారు. కాబట్టి ఇక్కడ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఫెన్సింగ్ క్రీడలో ఇంకా మంచి పరిణతి సాధించి పై స్థాయికి చేరాలని వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా డి.ఎస్.డి.ఓ షేక్ గౌస్ భాషా, ఫెన్సింగ్ కోచ్ రవీంద్ర, పాఠశాల స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ ఉపాధ్యాయులు సి.రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నందుకు పాఠశాల స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు అహ్మద్ భాషాను ఆమె అభినందించారు.

# కథలాపూర్ లో స్వామి వారి బ్రహ్మోత్సవాలు



**కథలాపూర్, మే 30 (నిఘా న్యూస్):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారికీ కల్యాణోత్సవం నిర్వహించారు. శ్రీవారితో పాటు అమ్మవారి విగ్రహాలను అందంగా అలంకరించారు. అంతకుముందు స్వామి మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి వేములవాడ బీజేపీ ఇంచార్జి ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని వికాస్ రావు పాల్గొనడం జరిగింది. ఆయన వెంట కథలాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు కంటె సత్యనారాయణ ఆలయ చైర్మన్ ఎల్లాల కిషన్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంద్ర విజయ్ రావు,మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్,గాంధారి శ్రీనివాస్, కథలపూర్ మహేష్,గడ్డం జీవన్ రెడ్డి, కల్లెడ ప్రసాద్, రాజశేఖర్,బండ అంజయ్య, పాలేపు నరేష్,జిల్లా సత్యం, ఆనందరెడ్డి, తెడ్డు మహేష్,మల్యాల శ్రీకర్,ఎల్లాల సాయిరెడ్డి,ముష్కరి కిషోర్, వల్లకొండ నవీన్ గౌడ్,చింతకుంట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల కుటుంబానికి కాంగ్రెస్ అండ

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి భరోసా**



**వనపర్తి, మే 30 (నిఘా న్యూస్):** ఆవుల చంద్రయ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ 19 వ వార్డులో గురువారం ఆవుల చంద్రయ్య మృతి చెందాడు. ఈ విషయాన్ని కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ యాదవ్ ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఆ కుటుంబానికి నగదు సాయాన్ని అందించారు. కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ యాదవ్, నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, జయనంద్, తిరుపతయ్య, రవి యాదవ్, గోపికృష్ణ సాగర్, శశాంక్ సాగర్‌లు ఆవుల చంద్రయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## అంగన్వాడీలు సేవా దృక్పథంతో పనిచేయాలి

**ఐసిడిఎస్, సిడిపిఓ దయామణి**



**కారేపల్లి, మే 30 (నిఘా న్యూస్):** ఐ సి డి ఎస్ సిడిపిఓ దయామని గురువారం కారేపల్లి, విశ్వనాథపల్లి, భాగ్యనగర్ తండా సెక్టార్ మీటింగ్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో నెలవారి రిపోర్ట్స్ మీద రివ్యూ చేయడం జరిగింది. అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడి హెల్పర్స్ సమయపాలన పాటించాలని ఆదేశించడం జరిగింది. సర్వేలో ఉన్న పిల్లలందరినీ బరువు తీసి ఎన్ హెచ్ టి ఎస్, పోషణ ట్రాకర్ ఏపీపీలో గ్రోత్ మానిటరింగ్ హండ్రెడ్ శాతం అప్లోడ్ చేయాలని తెలిపారు. అంగన్వాడి టీచర్స్ అందరూ గృహ సందర్శన చేసి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకొని ప్రీస్కూల్ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. విధుల్లో ఎవరైనా అలసత్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోషక విలువల గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు ప్రతిరోజు అందించాలని సమావేశంలో తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు లక్ష్యాలను నెరవేర్చేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరారు.

## సాయిబాబా ఆలయంలో ఘనంగా అభిషేకాలు



**కారేపల్లి, మే 30 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో బాబాకు అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి నాగ సాయి శర్మ ఆధ్వర్యంలో ముందుగా స్వామివారికి జలాభిషేకం నిర్వహించి, తదనంతరం పంచామృత అభిషేకాలు నిర్వహించారు. పూలమాలలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు నాగ సాయి శర్మ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో..

# మరమ్మతులు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్**



**ఉప్పల్, మే 30 (నిఘా న్యూస్):** 2024-25 విద్యా సంవత్సరానికి ముందే మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య బాల సంఘం మేడ్చల్ జిల్లా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం, ఉప్పల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏఐవై ఎఫ్ బృందం సర్వే నిర్వహించారు. ఉప్పల్ మండలంలో కేవలం 30 ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిధులు మంజూరు చేశారని, కానీ ఉప్పల్ మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ బడులకు నిధులు మంజూరు చేయాలని ఏ ఐ వై ఎఫ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ సంయుక్తంగా మాట్లాడుతూ తాము నిర్వహించిన సందర్శన నేపథ్యంలో సదరు పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని గుర్తించామన్నారు. ప్రధానంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు భయానకంగా ఉన్నాయని,తరగతుల కిటికీలకు సరైన డోర్లు లేవని అన్నారు. పాఠశాలకు చుట్టూ మద్యం సీసాలతో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందన్నారు. నీటి కుళాయిలు విరిగి, శిథిలావస్థకు చేరిందని,చెత్తాచెదారాలతో అపరిశుభ్రంగా ఉందని, పాఠశాలలో నీటి సమస్య అతి ప్రధాన సమస్యగా ఉందని,తరగతి గదులలో ఉన్న అనేక బెంచ్ లు విరిగి, ఊడిపోయి ఉన్నాయని, తరగతి గదులలో పెచ్చులు ఊడుతున్నాయని, పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు 24వ తేదే నుండి ఇప్పటివరకు అందుబాటులో లేరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ ను కాకుండా దీర్ఘకాలిక దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల మరమ్మత్తులు, మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉన్నందున వేసవి సెలవులు పూర్తయ్యే లోపుగా ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులను పూర్తి చేస్తే 2024 విద్య సంవత్సర విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం ద్వారా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షితులను చేయవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను గుర్తించి, అంశాల వారీగా ఎంపిక చేసి ఆయా పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆ పనులన్నింటినీ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారానే జరిగేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ ఆధీనంలో ఉండే జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్టీ) నిధుల్లో నుంచి పాఠశాలల అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, గిరి బాబు, బాల సంఘం నేతలు కీర్తన్, రవళి మధురిమ రమ్య సౌజన్య దీప్తి మోహన్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో అల్ట్రా సౌండ్ సేవలు ప్రారంభం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి



**ఉప్పల్, మే 30 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి రఘునాథ్ స్వామి గురువారం మినీ హబ్, అల్ట్రాసౌండ్ సేవలను ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ నారాయణరావు, డాక్టర్.పి.పద్మావతి, ప్రోగ్రామ్ ఆఫీసర్ మినీ హబ్స్, డాక్టర్ పుష్పాంజలి, రేడియాలజిస్ట్, డాక్టర్ సౌందర్య లత, మెడికల్ ఆఫీసర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.రఘునాథ్ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడిన రోగులకు ఉచిత వైద్య సేవలు, గర్భిణులకు అల్ట్రాసౌండ్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఉప్పల్ ఆసుపత్రిలో స్కానింగ్ మెషిన్ ఏర్పాటు చేశామని ప్రతి బుధవారం, శుక్రవారం, శనివారం అల్ట్రాసౌండ్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# మహేందర్ రెడ్డి జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఉపాధ్యక్షులు

### ఆవిర్భావ వేడుకల్లో జర్నలిస్టులను గుర్తించాలి

### రంగారెడ్డి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు



**రాజేంద్రనగర్, మే 30 (నిఘా న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యంపల్లి ప్రశాంత్ రెడ్డి ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు మాత్రమే అని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు,కవులు, కళాకారులు, రచయితలు ఇలా ఎన్నో సబ్బండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర ఉందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాల వారు ప్రత్యక్ష పరోక్ష ఉద్యమాలలో పాల్గొని రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులైన విషయాన్ని ప్రస్తుత ప్రభుత్వం మర్చిపోవద్దని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం జర్నలిస్టులను ఏమాత్రం గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# బైకును ఢీ కొట్టిన డిసిఎం

### తండ్రి మృతి రెండేళ్ల బాబుకు గాయాలు



**అబ్దుల్లాపూర్ మెట్, మే 30 (నిఘా న్యూస్):** జాతీయ రహదారిపై యు టర్న్ వద్ద రోడ్డు దాటుతున్న బైకును డీసీఎం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన గురు వారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపి వెస్ట్ గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, అత్తివాడులు గ్రామానికి చెందిన శెట్టి కనక ప్రసాద్(30) అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని ఇనాంగూడ గ్రామంలో నివాసం ఉంటున్నాడు.కాగా గురువారం ఉదయం తన రెండు సంవత్సరాల కొడుకు శివ కుమార్ ను తీసుకొని తన హెూండా షైన్ బైక్ (ఏపి39 డివై 5520) పైన అబ్దుల్లాపూర్ మెట్ చౌరస్తా వద్ద టిఫిన్ తేవడానికి వెళ్ళాడు. టిఫిన్ తీసుకొని తిరిగి వస్తూ ఇనాంగూడ గ్రామం కమాన్ ఎదురుగా విజయవాడ జాతీయ రహదారి (ఎన్ హెచ్ - 65) పై యు టర్న్ తీసుకుంటుండగా ఒక డీసీఎం(ఏపి 28 టిఎ 5229) డ్రైవర్ డీసీఎంను అజాగ్రత్తగా అతివేగంగా నడుపుతూ యు టర్న్ తీసుకుంటున్న శెట్టి కనక ప్రసాద్ బైక్ ను ఢీ కొట్టాడు . బైకును ఢీ కొట్టిన డీసీఎం డ్రైవర్ తన డీసీఎం ను వదిలి అక్కడి నుండి పారిపోయాడు. ఈ ఘటనలో బైక్ ను నడుపుతున్న శెట్టి కనక ప్రసాద్ రోడ్డుపైన పడిపోవడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా అతని రెండు సంవత్సరాల కొడుకు శివ కుమార్ రోడ్డుపై పడిపోవడంతో ముఖానికి ఇతర చోట్ల గాయాలయ్యాయి. వెంటనే అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి బంధువులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# అచ్చుతాపురంలో సిఐటియు వేడుకలు




**అచ్చుతాపురం, మే 30 (నిఘా న్యూస్):** సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం అచ్చుతాపురంలో ఘనంగా జరిగాయి. మండల కార్యదర్శి కే.సోమనాయుడు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము మాట్లాడుతూ 1970లో సిఐటియు ఆవిర్భవించిందని తెలిపారు. అప్పటినుంచి దేశంలో సరళీకరణ,ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకు నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు.

# నేటి యువతకు ఆదర్శంగా మోటూరి సేవలు



**వేములవాడ, మే 30 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణానికి చెందిన మోటూరి శంకరయ్య, విజయ దంపతులకు నలుగురు సంతానం వారిలో ప్రథమ పుత్రుడు మోటూరి మధు తనకు ఊహ తెలిసినప్పటి నుండి సమాజానికి తనవంతు ఏదో ఒకటి చేయాలి అనే తపనతో ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు ఎవరికి తెలియకుండా ఆర్థిక సహాయం అందించేవారు. మోటూరి మధుకు కరోనా సమయంలో తనకు ఒక ఆలోచన వచ్చింది నేను ఒక్కడినే ఇంత మందికి సహాయం చేస్తే తనతో కలిసి మెలిసి ఉండే మిత్ర బృందంతో కూడా వారి భాగస్వామ్యంతో నిరుపేదలకు, ఆపదలో ఉన్న ఎక్కువ మందికి సహాయం చేయచ్చు అని భావించారు తన ఆలోచనను తమ మిత్ర బృందం వాట్సాప్ గ్రూప్ లో తన అభిప్రాయం చెప్పారు. మిత్ర బృందం సై అనడంతో మూడు సంవత్సరాల క్రితం మన చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వేములవాడ పట్టణంలో ఉండడంతో ఎంతో మంది యాచకులు దేవస్థానం ఆవరణలో జీవిస్తారు వారికి తాను ఏర్పాటు చేసిన మన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్నదానం చేయడం, చలికాలంలో యాచకులకు దుప్పట్లు పంపిణీ చేయడం, ఎండాకాలంలో దేవస్థానం ఆవరణలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. మన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వందల మంది నిరుపేద కుటుంబాలకు చెందిన అమ్మాయిల వివాహానికి పుస్తె, మట్టెలు, చీర, సారెతో పాటు ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నారు. అలాగే వైద్యం చేయించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని రక్షించడమే లక్ష్యంగా పెట్టుకుని అలాంటి వారికి అండగా ఉంటూ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నారు. ఆక్సిడెంట్ లకు గురైన నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి సైతం వైద్యంతో పాటు ఆర్థిక సాయం చేస్తూ వేములవాడ పట్టణ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు.



# కల నెరవేరింది: కవయిత్రి అమీనా

### ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవంలో బంగారు నంది అవార్డు



**రవీంద్ర భారతి, మే 30 (నిఘా న్యూస్):** జై భారత్ సాహితి సేవను స్థాపించి గత రెండు సంవత్సరాలుగా సాహితీ సేవ చేస్తూ కవయిత్రిగా రచయిత్రిగా రాణిస్తున్న కవిరత్న అమీనా కలందర్ కు ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో బంగారు నంది అవార్డును అందజేశారు. ఇందిర ఫౌండేషన్ అధ్యక్షురాలు డా ఎన్ ఇందిర, ప్రధాన కార్యదర్శి డా.ఆలూరి విల్సన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా సినీ నటులు, దర్శకులు నిర్మాత పంజాల జైహింద్ గౌడ్, ప్రముఖ దర్శకుడు ఎస్ వి కృష్ణారెడ్డి, నిర్మాత కె అచ్చిరెడ్డి, సినిమా నటులు చింతకుంట రామ్ మానిక్, చిక్కడపల్లి సిఐ ఏ. సీతయ్య, ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ వారు అమీనా కలందర్ కు బంగారు నంది అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అమీనా కలందర్ మాట్లాడుతూ రవీంద్ర భారతిలో అవార్డు తీసుకోవడమనేది చిన్నప్పటి నుంచి నా కల. ఆ కల కవయిత్రిగా చాలా సార్లు నెరవేరినప్పటికీ, బంగారు నంది అవార్డు నాకు ఎంతో ప్రత్యేకమైనది. ఒక్కసారైనా రవీంద్రభారతిలో అడుగు పెట్టాలని కోరుకునే నా కల బంగారు నంది తీసుకునే స్థాయికి వచ్చింది. ఇదంతా నా తల్లిదండ్రులు చదివించిన చదువు, గురువులు నేర్పిన విద్యా బుద్దుల వల్లే సాధ్యమైనది. నేను ఈ స్థాయికి రావడానికి ప్రత్యేకంగా మా ఆయన కలందర్ కృషి, పరోక్షంగా మా అక్క వసియా, అన్నయ మహ్మద్ అబ్దుల్ ఖదీర్ల కృషి ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా తనను బంగారు నంది అవార్డుకు ఎంపిక చేసిన ఇందిర ఫౌండేషన్ అధ్యక్షురాలు డా ఎన్ ఇందిర, ప్రధాన కార్యదర్శి డా.ఆలూరి విల్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ఆర్టిస్ట్ సునామీ సుధాకర్, సద్దాం హుస్సేన్, రాయవరపు భువన, దర్శిని సినిమా హీరోయిన్ దర్శిని, కవులు కళాకారులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలు ఉచితంగా ఇవ్వాలి



**కారేపల్లి, మే 30 (నిఘా న్యూస్):** ఖరీఫ్ సీజన్లో అన్ని రకాల పంటల విత్తనాలు ,ఎరువులు, పురుగు మందులు ఉచితంగా ఇవ్వాలని వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు 50 శాతం సబ్సిడీపై దళిత గిరిజన చిన్న కారు సన్న కారు రైతులకు ఉచితంగా ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని తదితర రైతంగా సమస్యపై కారేపల్లి మండల తాసిల్దార్ కి అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు గుగులోతు తేజ నాయక్ ప్రసంగిస్తూ ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ ప్రారంభమైనప్పటికీ రైతాంగానికి అవసరమైన నాణ్యమైన విత్తనాలు ,ఎరువులు, పురుగుమందులు ప్రభుత్వం సప్లై చేయకుండా ప్రైవేటు వ్యాపార వర్గాలపై ఆధారపడడం వల్ల నకిలీ నాసిరకం కల్తీ విత్తనాలు రైతను నట్టేట ముంచుతున్నాయని ఫలితంగా రైతంగా వేలాది రూపాయలు నష్టపోతున్నారని దాని అరికట్టడంలో గత ప్రభుత్వం వర్గాలు వైఫల్యం చెందాయని వెంటనే కల్తీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వ సంస్థల ద్వారా సప్లై చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని హామీ నేటికీ అమలు జరగలేదని వెంటనే ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలపరిచి, కొత్త రుణాలు రైతం గాని వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే వరి పంటకు 500 రూపాయలు బోనసుగా చెల్లిస్తారని హామీ కేవలం సన్న రకానికి మాత్రమే అని ప్రకటించడం సరైనది కాదని అన్ని రకాల వడ్లుకు 500 రూపాయలు చొప్పున తక్షణమే వర్తింపజేయాలని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ప్రకృతి వైఫల్యాల వల్ల నష్టపోయిన పంటల నష్టపరిహారం రైతులకు నేటికీ అందలేదని తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని అలానే ఇన్సూరెన్స్ పథకాన్ని అన్ని పంటలకు వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రైతులకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని హామీ ఇచ్చి రైతులకు మోసం చేసిందని తక్షణమే స్వామినాథం కమిషన్ సిఫారలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .అన్ని రకాల పంటలకు కనీసం మద్దతు ధర ప్రకటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు కేలోతు లక్ష్మణ్, ధరావత లక్ష్మణ్, వడ్డే వెంకటేశ్వర్లు, పులకాని సత్తిరెడ్డి, ధరావత్ సక్రు నాయక్,బాలు తదితరులు పాల్గొన్నారు.

### పొరపాట్లకు చోటు ఇవ్వకుండా..

# పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు




### జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్

**శ్రీకాకుళం, మే 30 (నిఘా న్యూస్):** పొరపాట్లకు తావివ్వకుండా కేటాయించిన విధులు నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సక్రమంగా చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్ఓలు,ఎఆర్ఓలు, సూపర్వేజర్లుకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియపై ఆచరణాత్మకంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల 2024 సంబంధించి జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించిన అందరికి ధన్యవాదాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ స్ఫూర్తితో ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు. జూన్ 4న ఉదయం 6 గంటలకు శివాని ఇంజనీరింగ్ కళాశాల కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు.ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని అనంతరం నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లలో ఈవీఎంల ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఆయన వివరిస్తూ ఇందులో రెండు కవర్లు ఉంటాయని,బయటి కవర్ ని ఫారం 13-సి గా పిలుస్తారని, దానిని తెరిచిన తర్వాత రెండు డాక్యుమెంట్లు ఉంటాయని, అందులో ఒకటి డిక్లరేషన్ 13-ఏ, ఇంకొకటి 13-బి కవరులో వాస్తవ పోస్టల్ బ్యాలెట్ ఉంటుందన్నారు. డిక్లరేషన్ 13-ఏ లో తప్పనిసరిగా ఓటరు సంతకం చేసి ఉండాలని, దానితోపాటు గెజిటెడ్ అధికారి ధృవీకరించి సంతకం చేసి స్టాంపు వేయడం లేదా హెూదాని రాసి ఉండాలని, అలా ఉంటేనే అది చెల్లుబాటు బ్యాలెట్ ఓటుగా పరిగణించాలన్నారు. చెల్లుబాటుకాని ఓట్లు ఏవైనా ఉంటే 13-సి కవర్లో ఉంచి తిరస్కరిస్తూ వేరుగా పెట్టెలో ఉంచడం జరుగు తుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో పాటించాల్సిన ఆయా విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. శిక్షణా తరగతులలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఇచ్ఛాపురం, పలాస, పాతపట్నం, శ్రీకాకుళం, ఎచ్చెర్ల, నరసన్నపేట,నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు సుదర్శన్ దొర, డాక్టర్ భరత్ నాయక్,అప్పారావు, సి.హెచ్.రంగయ్య, లక్ష్మణమూర్తి, రామ్మోహనరావు, నోడల్ అధికారులు జడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, నోడల్ అధికారి ఎన్.బాలాజీ,మాస్టర్ ట్రైనర్లు శేషగిరి,మెప్మా పిడి కిరణ్ కుమార్, ఓట్లు లెక్కింపు సహాయ రిటర్నింగ్ అధికారులు, సూపర్వైజర్లు తదితరులు హాజరైనారు.

# ఈశ్వరయ్య సేవలు అభినందనీయం

### పదవి విరమణ సమావేశంలో డాక్టర్.రవీందర్ యాదవ్



**తాండూరు, మే 30 (నిఘా న్యూస్):** జిల్లా లెప్రసి అధికారి ఈశ్వరయ్య కుష్టు రోగి లక్షణాలు కలిగిన వారిని గుర్తించడంలో మొదటి స్థానంలో ఉండేవారని, జిల్లాకు మంచి పేరు తెచ్చారని, గతంలో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ వెల్లడించారు. జిల్లా లెప్రసీ అధికారి ఈశ్వరయ్య పదవి విరమణ కావడంతో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ అధ్యక్షతన ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో పదవి విరమణ పొందిన ఈశ్వరయ్యకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని లెప్రసీ వైద్య సిబ్బంది, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, వైద్య సిబ్బంది పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని జిల్లా లెప్రసీ అధికారి ఈశ్వరయ్య దంపతులను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా లెప్రసీ అధికారి ఈశ్వరయ్య 29 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని, వారు అంకితభావంతో విధులు నిర్వహించే వారని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసి అధికారి ఈశ్వరయ్య మాట్లాడుతూ తోటి సిబ్బందితో విధులు నిర్వహించేటప్పుడు కలిగిన అనుభూతులను గుర్తు చేసుకున్నారు.

# చిన్నబ్బ నాయుడు ని పరామర్శించిన పులివర్తి



**చంద్రగిరి, మే 30 (నిఘా న్యూస్):** చంద్రగిరి మండలం, నారావారిపల్లి గ్రామానికి చెందిన నారా చంద్రబాబు నాయుడు భందువు టీడీపీ నాయకుడు చిన్నబ్బ నాయుడు అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మండల నాయకులతో కలసి చిన్నబ్బ నాయుడుని పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించినట్లు పులివర్తి నాని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు తిరుమలాయ పాలెంలో మంత్రి పర్యటన



**పాలేరు, మే 30 (నిఘా న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయ పాలెం మండలంలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి, గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మండలంలోని కొక్కిరేణి, ఎర్రగడ్డ, గోపాలపురం, తిమ్మక్కపేట, తాళ్లచెర్వు, బీరోలు, ఏలువారి గూడెం, బంధంపల్లి, బచ్చోడుతండా, సోలిపురం, రాజారామ్, పైనంపల్లి, జూపెడ, కాకరవాయి, సుద్దవాగుతండా, ముజాహిద్ పురం, ఏనుకుంట తండా, మంగళిబండతండా, రఘునాథపాలెం గ్రామాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు నేరుగా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చని దయాకర్ రెడ్డి తెలిపారు.

# రాష్ట్ర చిహ్నం మార్చడం కాంగ్రెస్ మూర?త్వం

### బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి



**పాలేరు, మే 30 (నిఘా న్యూస్):** అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మభ్య పెడుతుంది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా అవసరం లేని పనులు చేస్తుంది. ఎటువంటి కారణం లేకుండా తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతికైన కాకతీయ కళా తోరణం, అలాగే తెలంగాణ, హైదరబాద్ మహానగరానికి గుర్తింపునిచ్చిన చార్మినార్ గుర్తులను రాష్ట్రం చిహ్నం నుండి తొలగించడం రేవంత్ సర్కార్ కు తెలంగాణ పట్ల వ్యతిరేకతని అలాగే ఆయనకు తెలంగాణ పట్ల వున్న అవగాహన రాహిత్యం ఈ చర్యతో మరోసారి బయటపడిందని ఆయన పరిపాలన తుగ్లక్‌ను గుర్తుచేస్తున్నయని ఈ చర్యను ప్రజాస్వామ్య వాదులు ఖండిచాలని, ఆయన పాలన వల్ల రాష్ట్రం తిరోగమన దిశగా వెళ్తుందని, బిఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, అన్నారు.

# జూన్ 3 న మంత్రుల ఛాంబర్లు స్వాదీనం..!




**విశాఖపట్నం, మే 30 (నిఘా న్యూస్):** సాధారణ పరిపాలనా శాఖ ఆదేశాలు జారీ. ఎ.పి లో ఎన్నికల కౌంటింగ్ అనంతరం కొత్త ప్రభుత్వం కొలువుతీరనున్నది..ఈ మేరకు మంత్రుల బాంబర్లు, సహాయకులను అప్పగించాలని సాదారణ పరిపాలనా శాఖ ఆదేశాలు జారీ చేసింది.మంత్రుల ఛాంబర్ల నుండి ఎటువంటి ఫైల్స్, ఇతర సామాగ్రి తరలించటం పై నిషేదం విధించినట్లు సాదారణ పరిపాలనా శాఖ అధికారులు తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు..

## రేపు హనుమాన్ జయంతి వేడుకలు

దమ్మపేట, మే 30 (నిఘా న్యూస్): దమ్మపేట మండల కేంద్రంలో జిసిసి ఆవరణ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ విజయ మహాగణపతి శ్రీ మర్రి భక్తాంజనేయ స్వామి దేవాలయ మందిరాలలో శనివారం హనుమత్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు మందిరాల స్థానాధిపతి చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి తెలిపారు, జిసిసి మేనేజర్ సుగ్గల నరసింహారావు, అకౌంటెంట్ యార్లగడ్డ పోలారావు, జిసిసి హమాలి వర్కర్స్ యూనియన్ భోగం సత్యం మర్రి భక్తాంజనేయ స్వామి భక్త కమిటీ మాడా హరికృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు శనివారం స్వామివారికి విశేష ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఐదు వేల నాగవల్లి దళ పత్రాలతో విశేష అర్చన, సహస్ర కుముద పుష్పాలతో పరాశర సంహిత విధానంలో మర్రిభక్తాంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు ఎటువంటి రుసుము చెల్లించకుండా పూజా క్రతువుల్లో పాల్గొనవచ్చు అని అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని సాయంత్రం నాలుగు గంటలకు హనుమాన్ శోభాయాత్ర మందిరాల వద్ద నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనాలని తెలియజేశారు.

## రైతులకు సకాలం లో నగదు చెల్లించాలి



జీలుగుమిల్లి, మే 30 (నిఘా న్యూస్): జంగారెడ్డిగూడెం డివిజన్ నవ భారత్ పరిధిలో ఉన్న రైతులందరూ యాజమాన్యానికి మర్యాద పూర్వకంగా విన్నవించు కుంటున్నారని ఆ సంఘం ప్రతినిధి చాట్రాతి ప్రసాద్ కోరారు. రైతులు ఫ్యాక్టరీకి పంట ఇచ్చినప్పటి నుండి రైతు ఖాతాలో నగదు జమ అవ్వడానికి ఎక్కువ రోజులు పడ్డటం రైతులకు ఆర్థిక ఇబ్బందిగా మారుతుందన్నారు.పంట కోసాక 15రోజుల పాటు నగదు అందక పోవడంతో ఒకవైపు కూలీలకు వేతనాలు చెల్లింపు,అలాగే సాగుకు సంబంధించి ఎరువలు కొనుగోళ్ల విషయంలో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని దీనితో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికి గాను ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న రైతులందరూ ఏకగ్రీవంగా యాజమాన్యాన్ని వారం రోజుల గడువు లోగా రైతుల కు నగదు చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మానవాళికి మెడిటేషన్ అత్యుత్తమ ఔషధం


### మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి



కరీంనగర్, మే 30 (నిఘా న్యూస్): మెడిటేషన్ భవిష్యత్తులో మంచి ఔషదమని ప్రముఖ రీసెర్చ్ స్కాలర్, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తమిళనాడు టీచర్స్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ, చెన్నై, రామకృష్ణ బీటీ కాలేజ్ డార్జిలింగ్ వెస్ట్ బెంగాల్ లు సంయుక్తంగా గురువారం నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో జిల్లాకు చెందిన రిసెర్చ్ స్కాలర్ డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి ఇన్నర్ పీస్ త్రూ యోగ స్ట్రాటజీస్ ఫర్ స్ట్రెస్ మేనేజ్మెంట్ అండ్ మెంటల్ వెల్ బీయింగ్ ఒత్తిడి నిర్వహణ మానసిక శ్రేయస్సు కోసం యోగా వ్యూహాల ద్వారా మానసిక ప్రశాంతత అనే అంశముపై డాక్టర్ భూపతి రజినీ దేవి అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజయోగ మెడిటేషన్ ద్వారా మానసిక సమస్యలను తగ్గించుకోవచ్చని అన్నారు. ఒత్తిడి, ఆందోళనలను అధిగమించడా నికి రాజయోగ మెడిటేషన్ ఔషధం వలె పని చేస్తుందని తన పరిశోధన పత్రంలో వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్జిత్ కరాటి అసిస్టెంట్ ప్రొఫెసర్ నేషనల్ సన్ యాట్ సేన్ యూనివర్సిటీ తైవాన్, డాక్టర్ సలాం సర్కార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్టీవెన్సన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ న్యూ జెర్సీ యూఎస్ఏ, డాక్టర్ బిధ్యారాయ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ విశ్వభారతి యూనివర్సిటీ, డాక్టర్ అంజన్ చక్రవర్తి ప్రొఫెసర్ అండ్ డైరెక్టర్ యు జి సి ఎం ఎం టి సి డాక్టర్ సోమ బందోపాధ్యాయ, వైస్ ఛాన్సర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ డాక్టర్ కే సాయి లీల, అసిస్టెంట్ ప్రొఫెసర్ అన్నామలై యూనివర్సిటీ తదితరులు రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించారు.

## సీఎంఆర్ఎఫ్ తో మెరుగైన వైద్య సదుపాయం

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మే 30 (నిఘా న్యూస్): అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సీఎంఆర్ఎఫ్ తో మెరుగైన వైద్య సదుపాయం పొందేందుకు ఎంతో అవకాశం ఉందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధి లోని సంజయ్ నగర్ కు చెందిన వేణుమాధవ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నా డు. బాధితుడి ధీనస్థితిని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే 'మైనంపల్లి' వెంటనే స్పందించారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం బాధితుని చేత 'సీఎం రిలీఫ్ ఫండ్' కు దరఖాస్తు చేయించారు. సంబంధిత దరఖాస్తును పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి రూ 2.50 లక్షల సీఎం ఆర్ఎఫ్ కింద మంజూరు చేశారు. సదరు ఎల్ఓసి పత్రాన్ని గురువారం హన్మంతరా వు, బాధితుడి కుటుంబీ లకు అందజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లా డుతూ అనారోగ్యానికి గురైన పేదలు 'సీఎంఆర్ ఎఫ్' తో మెరుగైన వైద్య సేవలను పొంద వచ్చునని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరమని, దీనిని వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ వీ సతీ ష్ కుమార్, శ్రీరామ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల దోపిడీయే ప్రభుత్వ విధానాలు

### కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న సిఐటియు



మనోహరాబాద్, మే 29 (నిఘా న్యూస్): సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రామయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఇండస్ మెడికేర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం యూనియన్ నాయకులు తిరుపతి మాట్లాడుతూ కార్మికుల ఐక్యత పోరాటం దిశగా 1970 మే 30న కార్మికుల హక్కుల కోసం సిఐటియు పుట్టినదని ప్రపంచ కార్మికులను ఐక్యం చేస్తూ కార్మిక వర్గాన్ని కాపాడుతూ కార్మిక వర్గం హక్కులు కాపాడడంలో సిఐటియు ముందు నిలిచి పనిచేస్తుంది. అన్నిరకాల దోపిడీల నుండి సమాజం విముక్తి చేయడం కోసం కార్మిక వర్గం రాజ్యా ధికారాన్ని స్థాపించడం ద్వారానే కార్మిక వర్గం దోపిడీ అంతం చేయవచ్చని సిఐటియు విశ్వసిస్తున్నది. 1990లో తీసుకు వచ్చిన నయా ఉదార విధానాల వలన పెట్టుబడిదారీ విధానం ద్వారా కార్మిక ప్రయోజనాలు దెబ్బతీయడం యాజమాన్యాలకు లాభాలు పెంచి పోషించడం జరుగుతుంది. మనదేశంలో మోడీ ప్రభుత్వ విధానాలు కార్మికులు రైతులు ఇతర శ్రామికులు వర్గానికే కాదు దేశానికి నిరుద్యోగం తీవ్ర స్థాయికి చేరుకుంది. పర్మనెంట్ ఉద్యోగాలు చాలా తగ్గిపోయాయి. ఎలాంటి ఉద్యోగ భద్రత, సామాజిక బాధ్యత, కార్మిక హక్కులు లేకుండా పోయాయి. ప్రస్తుతం ఉన్న 29 కేంద్ర కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడం ద్వారా మోడీ ప్రభుత్వం కార్మిక ప్రాథమిక హక్కులను కాలరాయడం సామాజిక ఉద్యోగ భద్రత లేకుండా చేయడం కార్మికులను బానిసత్వంలోకి నెట్టడానికి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి ఆమోదం చేసింది. ఈవిధానం వలన కార్మికవర్గం తీవ్ర నష్ట దాయకంలోకి వెళ్లే పరిస్థితి ఉంది కార్మిక చట్టాలను మొత్తం రద్దు చేసింది అందుకే కార్మిక వర్గం అంతా తన తక్షణ కర్తవ్యాలైన పర్మినెంటు, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటీ, ఉద్యోగ భద్రత కోసం నిరంతరం పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులు సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, ఏ శ్రీనివాస్, సుధాకర్, ఎల్ శ్రీనివాస్, ఉపేందర్, గిరి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో బ్లాక్ మార్కెట్ కు పిల్లి పెసర విత్తనాలు

### ఆందోళన వ్యక్తపరిచిన రైతన్నలు






తల్లాడ, మే 30 (నిఘా న్యూస్): వర్షాకాలం సీజన్ మరికొన్ని రోజులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లిపెసర విత్తనాలను రైతులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో పిల్లి పెసర విత్తనాలు తీసుకెళ్ళేందుకు రైతులు తల్లాడ సొసైటీ కార్యాలయానికి వచ్చారు. విత్తనాలను కొందరి రైతులకు ఇవ్వకుండా సొసైటీ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా విత్తనాలు అయిపోయాయని చెప్పి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తు అధిక రేట్లకు విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు విత్తనాల కోసం భారీగా వస్తున్నప్పటికీ సొసైటీ అధికారులు, సిబ్బంది విత్తనాలు లేవని చెప్పి బ్లాక్ వ్యాపారం చేస్తున్నారని రైతులు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా రైతులు అడిగిన అన్ని విత్తనాలను పంపిణీ చేయాలని, లేని పక్షంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తామని రైతులు పేర్కొంటున్నారు. పచ్చిరొట్ట, జీలుగులు, పిల్లి పెసర విత్తనాలు ఉంచుకొని తల్లాడ సొసైటీ అధికారులు లేవని చెప్పారని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఉంగరాల రామారావు అనే రైతు విలేకరుల ముందు వాపోయారు. సొసైటీ సీఈవో కొందరి నాయకుల కనుసన్నల్లో ఉంటూ రైతులకు విత్తనాలు ఇవ్వకుండా లేవని చెప్పిస్తున్నాడని పేర్కొన్నారు. తక్షణమే రైతులందరికీ ఇవ్వాలని, లేని పక్షంలో సొసైటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. జిల్లా కలెక్టర్ రైతులందరికీ విత్తనాలు సరఫరా చేయాలని చెబుతున్నప్పటికీ తల్లాడ సొసైటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ నాయకుల అండదండలతో విత్తనాలు పంపిణీ చేయడం లేదని రైతు కోసూరు మురళీకృష్ణ తెలిపారు. ఆన్లైన్ చేసుకొని విత్తనాలు కోసం వెళితే దాచుకొని లేవని చెప్పారన్నారు. తక్షణమే అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఉత్తమ పంచాయతీగా రామానుజవరం



### పరిశుభ్రత, పచ్చదనంలో రామాంజవరం ప్రథమం

### వైస్ ఎంపీపీ శీలం కోటిరెడ్డి దంపతులు



తల్లాడ, మే 30 (నిఘా న్యూస్): తల్లాడ మండలంలోని రామానుజవరం గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా రామానుజవరం గ్రామం ఎంపికైంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శీలం కోటారెడ్డి, వైస్ ఎంపీపీ శీలం శివ పార్వతి దంపతులు గ్రామ అభివృద్ధిలో నిరంతరం శ్రమించారు. గ్రామంలో సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనం, నర్సరీలు అన్ని సుందరంగా తీర్చిదిద్దారు. శివుని విగ్రహం చెరువులో ట్యాంక్ బండ్, పల్లె ప్రకృతి వనంలో భాగంగా పూల మొక్కలు పండ్ల మొక్కలు కూరగాయల మొక్కలు భారీగా నాటారు. ఆ గ్రామానికి అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీమంత్రి తారక రామారావును తీసుకు రావాలనే ఉద్దేశంతో గ్రామ మాజీ సర్పంచ్ కోటారెడ్డి గ్రామాన్ని అన్ని అంగులతో తీర్చిదిద్దారు. కొన్ని అనివార్య కారణాలవల్ల వారు రాలేక పోయినప్పటికీ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు తాగునీరు సౌకర్యార్థం తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉచిత ట్యాంకర్ ద్వారా తాగునీరుని సరఫరా చేస్తున్నారు. జిల్లాలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపిక కావడం పట్ల పలువురు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన జిల్లా, మండల స్థాయి అధికారులకు గ్రామ మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక ఉత్తమ గ్రామంగా ఎంపిక చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# దశాబ్ది వేడుకలను విజయవంతం చేద్దాం



### బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి

మేడిపల్లి, మే 30 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ది కాలం గడుస్తున్న సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగింపు వేడుకలు నిర్వహించాలని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని, పీర్జాదిగూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి తెలిపారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బండారి రవీందర్ సూచనల మేరకు వేడుకల నిర్వహణపై గురువారం బీఆర్ఎస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ అని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు శాంతియుతంగా పోరాటంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఆనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగినటువంటి ఉద్యమ ప్రస్థానమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకంపై జరిగిన ఉద్యమం తెలంగాణ ఉద్యమం అని, అనేక అపవాదులు, అవమానాలు గురైనా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే తప్ప ఈ ప్రాంతానికి విముక్తి లేదని, అభివృద్ధి సాధించదని కేసీఆర్ పట్టుదలతో తెలంగాణ నినాదాన్ని తీసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే కాళేశ్వరం లాంటి బహుళార్థక నిర్మాణం జరిగేది కాదని, తెలంగాణలో 24గంటల కరెంటు వాడినం అంటే తెలంగాణ ఉద్యమ విజయమన్నారు. రైతాంగం మూడు కోట్ల 20లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం పండించారంటే తెలంగాణ ఉద్యమేమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ది కాలం గడుస్తున్న సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ముగింపు వేడుకలు జూన్ 1వ తేదీ నాడు గన్‌పార్క్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్ వద్దగల అమరజ్యోతి వరకు సాయంత్రం 7గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి, రాష్ట్ర సాధనలో ప్రాణాలు త్యాగం చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి ఘననివాళి అర్పిస్తారన్నారు. తెలంగాణ ఆవిర్భావ జూన్ 2న ముగింపు వేడుకల సభను తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలలో అనాథ శరణాలయాలలో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. జూన్ 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ముగింపు వేడుకలు నిర్వహించి పార్టీ జెండాను, జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారని వివరించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్, ఆంజనేయులు, బాలరాజు, వెంకన్న, యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి, శంకర్ రావు, నాయకులు జోగి రెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్, చిర్ర సంతోష్ రెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేములకొండ కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్కే రసూల్ గాజుల యాదగిరి కోసాని మత్స్యగిరి శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

*-వలిగొండ, మే 30 (నిఘా న్యూస్):*

## మృతుడి కుటుంబానికి నిత్యావసరాలు



ధర్మపురి, మే 30 (నిఘా న్యూస్): ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బట్టు నర్సయ్య కొద్ది రోజుల క్రితం వడదెబ్బతో మృతి చెందగా వారి కుటుంబానికి ఎన్నారై కొలుముల దామోదర్ యాదవ్ అండగా నిలిచారు.తన సేవా సంస్థ కొలుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటాల్ బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను మృతుడి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ మల్లేశం గౌడ్, నాయకులు పులకొల్ల, సాయిని కొమరయ్య, నెరువట్ల రమేష్, మామిడి చందు, మెతుకు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప మహంకాళి జాతర



ధర్మపురి, మే 30 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రం నర్సింహులపల్లి గ్రామంలోని కురుమ సంఘాల ఆధ్వర్యంలో గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప మహంకాళి జాతర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహంకాళి బోనాల జాతర పెద్ద పండుగ 22 వ తేదీన ప్రారంభం అయినా వారం రోజుల నుండి ఘనంగా జరుగుతున్నాయి.రొజు ఒక కార్యక్రమం చొప్పున పోచమ్మ బోనాలతో ప్రారంభమైన జాతర చివరి రోజైన శ్రీ బీరప్ప మహంకాళి దేవతలకు పట్నం పరిచి కళ్యాణం జరిపించారు. అనంతరం ఎట్టి ముల్లెలు మోసి,గొర్రెలను మత్త కొలిపి వాటికి బాసింగాలు కట్టి ,బీరప్ప జీవిత చరిత్రను ఒగ్గు కళాకారులు కథ రూపంలో వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గొర్రెల పెంపక దారుల సహకార సంఘం సొసైటీ మండల ఫోరం చైర్మన్ జంగ మహేందర్,సంగ రంజిత్ యాదవ్,యాదవ సంఘం మాజి అద్యక్షుడు సందినేని కొమురయ్య,జెల్ల సంపత్ యాదవ్ పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించారు. అతిథులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు కొమ్మ మల్లేశం, సొసైటీ అధ్యక్షులు మంద మల్లయ్య,పంబాల స్వామి, కత్తెర్ల లచ్చయ్య,మంద సది, బొప్పనపెల్లి ఐలయ్య,వేల్పుల మల్లేశం,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రను తొలగించడం బాధాకరం



ధర్మపురి, మే 30 (నిఘా న్యూస్): రాజముద్ర నుంచి కాకతీయ కళాతోరణాన్ని తొలగించి ఓరుగల్లు కీర్తిని తగ్గించాలని చూస్తే ఊరుకొబోమని బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ పాకాల రాజయ్య గౌడ్ గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'బిఆర్ఎస్ పార్టీ ఆనవాళ్లు' ఉండకూడదనే అక్కసోతోనే రాజముద్రను మారుస్తున్నరన్నారని ఆగ్రహ వ్యక్తం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి సంస్కృతి, వారసత్వ సంపద గుర్తింపును మంటగలిపేలా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు మెచ్చిన కాకతీయుల పాలనకు తెలంగాణలో మొదటి నుంచీ ప్రత్యేక గుర్తింపు ఉన్నదని ఇప్పుడు తోరణాన్ని తొలగించి కొత్తగా రాజముద్రను మార్చాల్సిన అవసరమే మున్నదని ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అందేలా చూడకుండా కాలం గడుపుతున్నారని తెలిపారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



పెద్దపల్లి, మే 30 (నిఘా న్యూస్): కార్యక్రమానికి అందరూ హాజరు కావాలి కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జూన్ 2 ఆదివారం రోజున తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉదయం ఎనిమిది గంటల 45 నిమిషాలకు జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసిల్దార్ జాహీద్ పాష తెలిపారుఈ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

- గ్రూప్ వన్ పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా కేంద్రంలో సైబర్ కార్యాలయం ప్రారంభం
- జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్

**సంగారెడ్డి, మే 30 (నిఘా న్యూస్):** జిల్లాల్లో నకిలీ విత్తనాలు అమ్మకం పై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయం నందు అధునాతన సైబర్ కార్యాలయం ప్రారంభించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి అన్నా పెట్టే రైతన్నలను మోసం చేస్తే సహించి లేదనీ పేర్కొన్నారు. హాప్ ఎన్నికలకు కీలక ఘట్టం కౌంటింగ్. జూన్ 4వ తేదిన జరిగే కౌంటింగ్ కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం, జిల్లాలో నకిలీ విత్తనాల నమూనాలు ఉండటానికి వీలులేదని తెలిపారు. అలాగే గ్రూప్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. హాప్ ఎన్నికలను ప్రశాంతంగా ముగించుకొని, ఎన్నికలలో చివరి, కీలక ఘట్టమైన కౌంటింగ్ దశకు చేరుకున్నాం అని, జూన్ 4వ తేదిన గీతం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే కౌంటింగ్ కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులకు సూచనలు చేశారు. కౌంటింగ్ కు వచ్చే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులకు, కార్యకర్తలకు వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద బారికెట్స్ ఏర్పాటు చేయాలని, ఎంట్రీ పాస్లు లేనిది ఎవ్వరిని లోనికి అనుమతించరాదన్నారు. కౌంటింగ్ హాల్ లోపలికి ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నిషేదిత వస్తువులను అనుమతించరాదని అన్నారు. కౌంటింగ్ ప్రారంభమైన తరువాత ప్రతి రౌండ్ అనంతరం మీడియా పాంట్ వద్ద అనౌన్స్మెంట్ వస్తుందని ఎవ్వరూ కూడా అధైర్యపడవలసిన పని లేదన్నారు. కౌంటింగ్ అనంతరం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, నకిలి విత్తనాలు అమ్మినట్లు తేలితే క్రిమినల్ కేసులు నమోదు చేయలన్నారు. నకిలీ విత్తనాలను గుర్తించడానికి



గ్రామాల వారీగా అగ్రికల్చర్ అధికారులతో కలిసి పని చేయాలని పోలీస్ యస్.హెచ్.ఒలకు సూచించారు. జూన్ 9 వ తేదిన జరిగే గ్రూప్-పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ప్రతి పరీక్ష కేంద్రానికి వెళ్ళడానికి గాను ప్రధాన రోడ్డు నుండి సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న సూచనలను తప్పని సరిగా పాటించాలని ఉదయం 10 గంటల తరువాత పరీక్ష కేంద్రంలోనికి ఎవ్వరిని అనుమతించరని, అభ్యర్థులు ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్, డియస్పిలు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, యస్.బి.ఇన్స్పెక్టర్స్, మల్లేష్, జిల్లా ఇన్స్పెక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో... పోలీసుల సన్నద్ధత అభినందనీయం

**తిరుపతి, మే 30 (నిఘా న్యూస్):** సమాచారం అందిన కేవలం 20 నిమిషాల్లోనే విధి నిర్వహణకు సంసిద్ధులైన 142 మంది జిల్లా సాయుధ దళ పోలీసులు. జిల్లా ఎస్పీవి. హర్షవర్ధన్ రాజు.తరపున ఏఆర్ డిఎస్పి రవీంద్రారెడ్డి అత్యవసర సమయంలో స్పందించిన పోలీసులను పేరుపేరునా అభినందించారు. అత్యవసర సమయంలో పోలీసుల సన్నద్ధత ఎలా ఉందో తెలుసు కునేందుకు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపిఎస్., ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పి లు రవీంద్రారెడ్డి, రమణయ్య వారు బుధవారం సాయంత్రం 10. గంటలకు 142 మంది సాయుధ దళ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సదరు జిల్లా సాయుధ దళ పోలీసులు కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే స్థానిక పోలీస్ మైదానం నందు విధి నిర్వహణకు సంసిద్ధులై బి.పి. జాకెట్, స్టోన్ గార్డ్, హెల్మెట్, లాఠీ, ఆయుధాలు, తదితర సామాగ్రిని ధరించి విధులకు హాజరైనారు. ఈ సందర్భంగా ఏ.ఆర్. డిఎస్పి లు మాట్లాడుతూ కౌంటింగ్ రోజు గానీ, ఆ తర్వాత రోజు గానీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటూ, ఒకవేళ ఏమైనా జరిగితే వాటిని ఎలా అణచివేయలో తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో ఏదైనా అత్యవసర సమయాలలో నిర్ణీత



గడువులోగా హాజరై, శాంతి భద్రతల పరిరక్షణకు నిత్యం తోడ్పాటునందించాలని పిలుపునిచ్చారు. అత్యవసర సమయంలో విధులకు హాజరైన అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ రివార్డులను ప్రకటించాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళం డిఎస్పీలు రవీంద్రారెడ్డి, రమణయ్య,ఆర్ ఐ లు రమణారెడ్డి, రమణ,రాజశేఖర్ రెడ్డి,హరికృష్ణ, పోతురాజు, శివారెడ్డి, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

## గోదావరిఖని 11 ఇంక్లైన్ లో ఇద్దరి మృతి

**పెద్దపెల్లి, మే 30 (నిఘా న్యూస్):** సింగరేణిలో మరణించిన ఇజ్జగిరి ప్రతాప్ మృతదేహాన్ని పరిశీలించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ బొగ్గగని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడికే 11 ఇంక్లైన్లో ప్రమాదాల పరంపర కొనసాగుతూనే ఉన్నది. యాజమాన్యం రక్షణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైంది ప్రతాప్ నడుపుతున్న ఎల్ హెచ్ డి పూర్తిగా చెడిపోయిన స్థితిలో ఉండి దాని బ్రేకులు పనిచేయక, పైన ఉండవలసిన పై కప్పు లేకపోవడం వలన ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ బండి కండిషన్ మీద అనేకసార్లు కార్మికులు యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోని యాజమాన్యం ప్రతాప్ ను హత్య చేసినట్టుగానే టీబీజీకేఎస్ భావిస్తున్నది. 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి 37 వేల కోట్ల టర్నోవర్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి కార్మికుల పట్ల యాజమాన్యం శీత కన్ను వేసింది కేవలం ఉత్పత్తి లక్ష్యాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న సింగరేణి యాజమాన్యం రక్షణ చర్యలు చేపట్టడంలో ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నది. దాని మూలంగా కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి గత అనేక నెలలుగా రక్షణ సమావేశాలు జరగక పోవడం వలన రక్షణ చర్యలు అడుగంటి పోయినాయి. స్థానిక యాజమాన్యాలు కూడా కేవలం ఉత్పత్తిపైనే దృష్టి పెట్టాయి ఇది అనేక సమస్యలకు కారణమవుతుంది. అనేక ఏళ్లు సంస్థ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సింగరేణి కార్మికులు దురదృష్టవశాత్తు మరణిస్తే వచ్చే పరిహారం కూడా సరైన పద్ధతిలో లేదు దాని మూలంగా కార్మికుల తదనంతరం వారి కుటుంబాలు అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నాయి. తమ వేతనాలు పిల్లల చదువులకు, ఇంటి పోషణకు మాత్రమే సరిపోతున్న స్థితిలో కార్మికులు ఆర్థిక వెనుకబాటుకు గురవుతున్నారు. ఈ స్థితిలో సింగరేణి యాజమాన్యం మరణించిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టత చేకూర్చే విధంగా పరిహారాన్ని నిర్ణయిస్తే బాగుంటుంది కార్మికున్ని కేవలం పనిచేసే యంత్రంగానే భావిస్తే ఇది అమానవీయత అవుతుంది. ఈ స్థితిలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం హేతుబద్ధత కలిగిన నష్టపరిహారాన్ని ఇచ్చే విధంగా సింగరేణి యాజమాన్యం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తుంది. రక్షణ



చర్యల్ని గాలికి వదిలేసిన కారణంగానే ఇజ్జగిరి ప్రతాప్ మరణించడం జరిగింది కనుక దీనికి బాధ్యులైనటువంటి అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని తద్వారా భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించే అవకాశం ఉంటుంది గోదావరిఖని లెవెన్ ఇంక్లైన్లో పని చేసే కార్మికులు బావి లోపలనే కాకుండా రోడ్డు ప్రమాదాలలో సైతం మరణిస్తున్నారు. ప్రమాదాల నివారణకు పరిష్కార మార్గాలు ఉన్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదు ఫలితంగా పారిశ్రామిక అశాంతి నెలకొనే ప్రమాదం ఉంది. పాత రోడ్డు మార్గాన్ని పునరుద్ధరిస్తే ప్రమాదాలను నివారించవచ్చు కానీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నది దీనిపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ఇజ్జగిరి ప్రతాప్ మరణాన్ని యాజమాన్య హత్యగానే భావిస్తూ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల టీబీజీకేఎస్ పోరాట కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. గోదావరిఖని-11 ఇంక్లైన్ లో ప్రమాదాల నివారణకు యాజమాన్యాన్ని తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి వెంట యూనియన్ నాయకులు నూనె కొమురయ్య, పర్లపెల్లి రవి, చెల్పూరి సతీష్, దూట శేషగిరి, ఎం.రాజేశం, పల్లె సురేందర్, బొగ్గుల సాయి, రవికిరణ్, సందీప్, కుమార్, శ్రావణ్ తదితరులున్నారు.

## గో అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి

### గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలి

**వరంగల్, మే 30 (నిఘా న్యూస్):** గోవధ నిషేధ చట్టాన్ని ,రాష్ట్రవ్యాప్తంగా ఖచ్చితంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ గోరక్ష రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లో, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది. సుబేదారి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ,పి సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మరియు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి Dr.బి రమ్య గారికి విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోవులను కాపాడాలి, గోవధ నియంత్రించాలి, లారీలు, డీసీఎం లలో, క్లోజ్డ్ కంటైనర్స్ ద్వారా జరిగే గోవుల అక్రమ రవాణా పై తగిన చర్యలు తీసుకోవాలని చెక్ పోస్టు ఏర్పాటు చేయాలని బజరంగ్దళ్ సురక్షా ప్రముఖ్, కొల్లూరి ఆదిత్య సాయి విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు గురువారం ఉదయం ఒక విజ్ఞాపన పత్రాన్ని వారికి అందజేశారు.ఇటీవల కాలంగా జిల్లాలో గోవుల అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతుందని, గోవధ నిషేధ చట్ట మున్నా అక్రమ రవాణా దారులు ఏమాత్రం భయపడకుండా ఆవులను, గేదెలను అక్రమంగా రవాణా చేస్తూ దారుణంగా, కిరాతకంగా వధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.సకల దేవతల స్వరూపం "గోమాత" వేద కాలం నుండి గోవును ఆరాధ్య దేవతగా భావిస్తున్నాము. మెజారిటీ ప్రజలైన హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వరంగల్ మహానగరంలో పలు చోట్ల మాంసం వ్యాపారులు మరికొందరు ఆవులను, లేగదూడలను వధించి బహిరంగ ప్రదేశాలలో రోడ్ల పక్కకు, హిందూ జనసంచార ప్రదేశాలలో 35 స్థలాలలో నగరం నడిబొడ్డున విక్రయించుచున్నారు అని తెలియజేశారు. ఆవులతో పాటు ఆరోగ్యకరంగా ఉన్న ఎద్దులు, దున్నలు గేదలు లేక దూడలను వధిస్తున్నారు అని ఆరోగ్యకరమైన పశువులను వధించకూడదని గోవధ నిషేధ చట్టం1977 చెబుతుందని అన్నారు. జన సమూహాల మధ్య పశు కళేబరాల నుండి నూనె టీ పొడి లాంటివి తయారు చేసే కర్మాగారాలను ఏర్పాటు చేసి ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. గ్రామాలలో దేవాలయాలకు వదిలేసిన గో సంతతిని వేలంపాట ద్వారా అన్యమతస్తులు అమ్ముతున్నారు. బక్రీద్ సందర్భంగా



రాష్ట్రవ్యాప్తంగా అన్ని నగరాలలో గట్టి నిఘాను ఏర్పాటు చేసి ఆవులు లేగ దూడలు ఎద్దులు గోవధశాలకు తరలకుండా చూడవలసినదిగా కోరుచున్నాము. గత అనేక సంవత్సరాలుగా గో భక్తులు, గోవుల అక్రమ రవాణాను గుర్తించి ప్రభుత్వానికి పోలీసులకు తెలియజేస్తూ గోవులను రక్షించడంలో సహాయపడుతున్నాము. మా సహకారాన్ని ఇప్పటిలాగా స్వీకరిస్తూ వరంగల్ మహానగరంలో జరిగే గోవదను అరికట్టాల్సిందిగా, గోవులను వధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మహానగరంలోని గోవధ కేంద్రాలలో మరియు ఇండ్లల్లో లేగదూడలు ఆవులు ఎద్దులను వధించడానికి సిద్ధంగా ఉన్నారు. వాటిని ఏకకాలంలో తనిఖీలు చేసి పట్టుకొని గోవులను రక్షించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోవధ నిషేధ చట్టం ప్రకారం గోవులను రక్షించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోరక్ష ప్రముఖ్ నంగునూరు నాగరాజు, నల్లెల వెంకటేశ్వర్లు, దుర్గా వాహిని విభాగ్ సంయోజిక సంతోషం నాగమణి, సాహసంయోజిక చిగుమల్ల మౌనిక, ధర్మాచార్య ప్రముఖ్ గూడూరు రాకేష్, బజరంగ్ దళ్ సంయోజక్ బొజ్జం సిద్దు తేజ, భవాని నగర్ ప్రకండ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, మఠ మందిర్ ప్రముఖ్ అనుమాండ్ల శివ కృష్ణ, బజరంగ్ దళ్ న్యూ శాయంపేట సంయోజక్ పొనుగంటి ప్రవీణ్, బైరిశెట్టి రాజేష్ శ్రీరామ్ రోహిత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బరిలో కొండా



**శేరిలింగంపల్లి, మే 30 (నిఘా న్యూస్):** తెలంగాణ ఓలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బరిలో తెలంగాణ హాకీ ఆద్యక్షుడు, చందానగర్ నివాసి కొండ విజయ్ కుమార్ ఉన్నారు. ఫతేమైదాన్ తెలంగాణ ఓలింపిక్ భవన్ లో ఏన్నికల అధికారికి ఈ మేరకు కొండ విజయ్ కుమార్ నామినేషన్ ను అందచేసారు. జూన్ 9న తెలంగాణ ఓలింపిక్ భవన్ లో ఏన్నికల జరగనున్నాయి. మాజీ ఏంపి జితేందర్ రెడ్డి ఆద్యక్షుడుగా పోటి చేస్తున్న ప్యానల్ నుండి పోటి చేస్తున్నట్లు కొండ విజయ్ పేర్కొన్నారు. తెలంగాణ ఓలింపిక్ ఆసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా తనకు అవకాశం వస్తే తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తానని తెలంగాణ హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ తెలిపారు.

## వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్, మే 30 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 40 వ డివిజన్లో డైరెక్టర్ స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ తెలంగాణ మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ అండ్ చైర్పర్సన్ వరంగల్ జిల్లా అద్వర్యంలో నిర్వహిస్తున్నా వేసవి హ్యాండ్బాల్ శిబిరం ను గురువారం ఏఈ బి.అశ్విని కుమార్ టి.ఉమేష్ కరీమాబాద్ సబ్స్టేషన్ వేసవి శిబిరం ను సందర్శించారు. వేసవి శిక్షణ శిబిరం లో ఉన్న క్రీడాకారులతో ముచ్చటించారు. క్రీడాకారులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండేందుకు ఆటలలో పాల్గొనండని వేసవిలోశిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రీడాకారులతో ముచ్చటించారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనాయతుల్లా అక్తర్ కోచ్ అరుణ్ సీనియర్ ప్లేయర్ శ్రవణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## టమోటా పంటపై ఏనుగుల దాడి

### నష్ట పోయిన టమోటా రైతుకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చిన ఎఫ్ డిఓ



**చిత్తూరు, మే 30 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి మండలం కోగిలేరు పంచాయతీ దాసనంపల్లి వద్ద టమోటా పంటపై ఏనుగులు దాడిచేసి నాశనము చేశాయి. దాసనంపల్లి చెందిన రైతు లక్ష్మమ్మ శంకరప్ప దంపతులు టమోటా పంటవేశారు. ఈక్రమంలో బుధవారంపగలుకూలీలచే70బాక్సుల్లోటమోటాలు కోయించి,రాత్రి పొలంవద్ద ఉంచారు. గురువారం ఉదయం పలమనేరు వ్యవసాయ మార్కెట్టుకు వెళ్ళడానికి సిద్దంగా వున్న టమోటా బాక్సులను ఏనుగులు ధ్వసం చేశాయి. ధ్వంసం అయిన టమోటాల విలువ అక్షరాలా 70వేల రూపాయలు దాకా ఉంటుందని మీడియాతో రైతులు తెలిపి వాపోయారు.ఈ విషయంపై సంబంధింత ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవికుమార్ కు కూడా సమాచారం ఇవ్వడం జరిగిందని బాధితులు పేర్కొన్నారు.

## పాకాల పోలీస్ స్టేషన్ ను.. సందర్శించిన ట్రైనీ ఎస్ పి పటేల్ దేవరాజ్ మనీష్



**చంద్రగిరి, మే 30 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ ను తిరుపతి జిల్లా ట్రైనీ ఎస్పీ పటేల్ దేవరాజ్ మనీష్ గురువారం సందర్శించారు. ఎన్నికల అనంతరం పాకాల మండలంలో పరిస్థితుల గురించి పాకాల సిఐ రాజగోపాల్ ని అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల కౌంటింగ్ జూన్ 4వ తేదీ రోజున మండలంలోని సమస్యాత్మకప్రాంతాలలోఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు.

## హెూటల్ మేనేజ్మెంట్ కోర్స్ కు దరఖాస్తు చేసుకోండి



**తిరుపతి, మే 30 (నిఘా న్యూస్):** స్థానిక అలిపిరి, జూపార్క్ రోడ్డులోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రీషియన్ కళాశాల నందు హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులు చేయదలచిన వారు జూన్21వ తేదీ లోపు పూర్తి చేసిన వారి దరఖాస్తులను కాలేజీకి అందేలా పంపాలని. ఆ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రమణ ప్రసాద్ తెలియజేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా ముందు ఆ కళాశాల అడ్మిషన్ ఇంచార్జ్ శివరామకృష్ణ, ఏవో భార్గవి, ఫ్యాకల్టీ సునీత తదితరులతో కలిసి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వంచే ఈ కళాశాల నడుపబడుతుందని తెలియజేశారు. 2024 25 సంవత్సరానికి గాను ఇంటర్, డిగ్రీ డిస్కనెక్ట్ అయిన అభ్యర్థులు ఆరు నెలల నుండి మూడేళ్ల లోపు ఉన్న వివిధ కోర్సులకు అప్లై చేసుకోవచ్చు అని పిలుపునిచ్చారు. ఈ వివిధ రకాల కోర్సులకు సంబంధించి కళాశాలలో తీరీ క్లాసెస్ శిక్షణ తో పాటు పెద్ద ఫైవ్ స్టార్ హెూటల్ లో ప్రాక్టికల్స్ ద్వారా పూర్తి శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను కల్పిస్తా మన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా జరపాలి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, మే 30 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కష్టపడాలని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు పార్టీ నేతలకు కార్యకర్తలకు సూచించారు. కార్పొరేషన్ లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యకర్తలకు అండగా నేనుంటానని మీరు ఉత్సాహంగా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని అన్నారు. పార్టీకి మోసం చేసిన వారిని మళ్లీ పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదని అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మూడు రోజులు ఉత్సవాలు ఘనంగా జరపాలని కెసిఆర్ ప్రకటించారని తెలంగాణ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు

### శమంతకమణి లాంటి గొప్ప వ్యక్తి బాబు

### పుస్తకావిష్కరణలో సభలో సూరా సుధాకర్ రెడ్డి




**తిరుపతి, మే 30 (నిఘా న్యూస్):** ప్రపంచంలోని మేధావులలో ఒకరైన రాష్ట్ర మాజీ సి.ఎం.నారా చంద్రబాబు నాయుడు. పురాణాల్లో చెప్పుకునే అత్యంత గొప్ప శమంతకమణితో సమానంగా అభివర్ణిస్తూ రచించిన. చంద్రబాబు ఎక్స్,ఓ, అనంత భావజాలికుడు అనే పుస్తక ఆవిష్కరణలో వక్తలు కొనియాడారు. గురువారం స్థానిక సింధూరి పార్క్ హెూటల్ నందు ఏర్పాటుచేసిన పుస్తకావిష్కరణకు రచయిత సాకమూరు శ్రీనివాస ప్రసాద్ తో పాటు (బిజెపి) భాను ప్రకాష్ రెడ్డి, టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, డాక్టర్ యన్ బి సుధాకర్ రెడ్డి, నరసింహ యాదవ్, సురా సుధాకర్ రెడ్డి, సింధూరి పార్క్ హెూటల్ అధినేత వెంకయ్య తదితరులు హాజరు కాగా ఘనంగా పుస్తకావిష్కరణ జరిగింది. చంద్రబాబుతో వారికి ఉన్న అనుభవాలను వక్తలు నెమరు వేసుకున్నారు. చంద్రబాబు ఎక్స్ ఓ,అనంత భావజాలికుడు అను పుస్తక పరిచయ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ మాట్లాడుతూ చంద్రబాబు నిర్ణయాలు కఠినంగా ఉన్నట్లు అనిపిస్తాయి కానీ పరుగులు తీసే కాలాన్ని ఒడిసి పట్టి దానిని భావితరాల భవిష్యత్తు కు అనుసంధానించడంలో చంద్రబాబుకు సాటి మరెవరూ లేరు. సురా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును చాలా మంది అత్యంత విలువైన కోహినూర్ వజ్రంతో పోలుస్తుంటారు. చంద్రబాబు ఆలోచన చూస్తే వారిని కోహినూర్ వజ్రంతో పోల్చటం సరికాదేమో అనిపిస్తుంది.శమంతకమణి రోజుకు ఎనిమిది బారువుల బంగారం ఇస్తుంది. ప్రతిరోజు బంగారాన్ని ఇచ్చే ఆ మనీ విలువను ఏక మొత్తంగా లెక్కించటం ఎవరికి సాధ్యం. అదేవిధంగా చంద్రబాబు ఆలోచనలకు అంతం ఉండదు.ఆ ఆలోచనలు అనుక్షణం సంపద సృష్టి కారకాలుగానే ఉంటాయి. చంద్రబాబు మన తెలుగుజాతి సంపద ఆ సంపదను కాపాడుకోవడం మన కర్తవ్యం బాధ్యతగా భావిస్తున్నాను.

## గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం



**విశాఖపట్నం, మే 30 (నిఘా న్యూస్):** విశాఖ జిల్లా అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నగరంలో డాబాగార్డెన్లోని ఒక ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ దాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి హాజరైన సుమారు 800 మంది కుల సంఘాల నేతలు హాజరయ్యారు. హాజరైన సభ్యుల సమక్షంలో జిల్లా సంఘం నూతన కార్యవర్గం ట్రస్ట్ బోర్డు కమిటీ ఎన్నిక జరిగినది. ఈ ఎన్నికలో జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ దాడి సత్యనారాయణని, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా డాక్టర్ పెబ్బిలి రవికుమార్ ని ఎన్నికయ్యారు. సంఘం కన్వీనర్ గా కన్వీనర్ గా, జిల్లా సంఘం వ్యవస్థాపకులు ఎన్నేటి తాతారావుని, ప్రధాన కార్యదర్శి లుగా చిత్రాడ అప్పారావు పేరూరు గణేష్ లను, కోశాధికారిగా ఎన్నేటి సన్యాసిరావుని లీగల్ సెల్ అధ్యక్షులుగా తెలుకల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. మహిళా కమిటీని జిల్లా సంఘ వ్యవస్థాపక సభ్యులు ఎన్నేటి వెంకటరమణ ప్రకటించగా హాజరైన సభ్యుల హర్షద్వానాల మధ్య, ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ దాడి సత్యనారాయణ ని, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా డాక్టర్ పెబ్బిలి రవికుమార్ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం పురోభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, ఎటువంటిసమస్యల పరిష్కారానికి, కుల బంధువుల సంక్షేమానికి, శక్తివంచన,లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా సబ్యులకు హామీ ఇచ్చారు

## పీర్జాదిగూడలో కబ్జాలపై

# ఫిర్యాదుల నాటకం

- ప్రభుత్వ స్థలాలు చెరువుల కబ్జాలపై ఫిర్యాదులు చేసి మౌనవ్రతం పాటిస్తున్న నేతలు
- నేతల మౌనవ్రతంపై మున్సిపల్ ప్రజలకు అనుమానాలు
- అయినా ఇంతవరకు ఒక్క కబ్జాను అయినా నిరోధించలేని అధికారులు
- తాజాగా ప్రభుత్వ భూమిని రక్షించాలంటున్న మహిళ కాంగ్రెస్
- ఎమ్మార్వో కు ఫిర్యాదు, స్పందించని పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి



**మేడిపల్లి, మే30 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలో కబ్జాలపై గతంలో డిప్యూటీ మేయర్‌తో పాటు టిఆర్ఎస్ కార్పొరేటర్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఏం జరిగిందో తెలియదు కానీ మౌనవ్రతం దాల్చడం మున్సిపాలిటీలో చర్చనీయాంశంగా మారింది. అదే తరహాలో చెరువులు కుంటలు నాలాలను కబ్జా చేస్తున్న వారిపైన స్థానికులు ఫిర్యాదు చేయడం మౌన వ్రతం పాటించడం మున్సిపాలిటీలో సాధారణ విషయం గా మారింది. కానీ నేటి వరకు కబ్జాలను ఎవరు ఆపలేకపోవడం గమనార్హం. అదే బాటలో నేడు మరో నేత కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు శ్రీలత నాయక్ గురువారం ఎమ్మార్వో ను కలిసి కబ్జాలపై ఫిర్యాదు చేశారు. అంతటితో ఆగకుండా కబ్జాలను కూల్చివేయని పక్షంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రి శ్రీధర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసే ప్రభుత్వ స్థలాలను కాపాడు తానని శపథం చేశారు. మరి ఈమె కోరిక ఎంతవరకు నెరవేరుతుందనేది మున్సిపాలిటీలో చర్చనీయాంశంగా మారింది. లేదా గతంలో డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ల ఫిర్యాదు అనంతరం మౌనవ్రత నాటకం మాదిరిగానే తంతు కొనసాగుతుందా అనేది వేచి చూడాలి. ఇక వివరాల్లోకి వెళితే మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో ప్రభుత్వ భూమి అయిన సర్వేనెంబర్ 62 లో స్థానిక కార్పొరేటర్, భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, నాయకులు కలిసి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లుగా చేసి అమాయకులైన ప్రజలకు విక్రయించి ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలను నిర్మిస్తున్నారు. ఇదే విషయాన్ని గతంలో ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చి వేశారు. కానీ నేడు కొంతమంది భూకబ్జా దారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి ఈ ప్రభుత్వ స్థలంలో యదేచ్ఛగా కార్పొరేటర్ బినామీ పేరుతో విక్రయించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయంపై మేడిపల్లి మండల ఎమ్మార్వో హసీనాను కలిసి ఈ సమస్యను క్షుణ్ణంగా వివరించారు. తక్షణమే స్పందించి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా నిర్మాణం చేపడుతున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై, వారికి సహకరిస్తున్న స్థానిక కార్పొరేటర్ పై సరైన రీతిలో చర్యలు తీసుకోవాలని, విచారణ జరిపించి అక్రమ నిర్మాణాలను అరికట్టి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని పిఎంసి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత నాయక్ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. భూకబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి శ్రీధర్ బాబు ని, జిల్లా కలెక్టర్ ను స్వయంగా కలిసి విషయం వివరించి భూఅక్రమ దారులపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడేంతవరకు పోరాడుతానని తెలిపారు.



## కోర్టు కేసులో ఉన్న స్థలంలో

# అక్రమ బోర్లు

- నిబంధనలకు నీళ్లు వాల్టా చట్టానికి తూట్లు
- రౌడీలను కాపలా పెట్టి ఆరు బోర్లు వేసిన వైనం
- పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది
- స్పందించని పోలీసులు

**కూకట్‌పల్లి, మే30 (నిఘా న్యూస్):** అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించడంతో పాటు అక్రమాన్ని సక్రమం చేసుకునే విధంగా వివాదంలో ఉన్న భూమిలో ఆరు బోర్లు వేసి కోటం తప్పు దోవ పట్టిస్తున్న సంఘటన 1007 సర్వే నంబర్ లో బయటపడింది. కోర్టు వివాదంలో ఉన్న భూమిలో అక్రమంగా బోర్లు వేసిన పట్టించుకునే నాథుడు కరువయ్యారు. వాల్టా చట్టానికి నిబంధనలకు తూట్లు పడుతూ అక్రమంగా బోర్లు వేసినా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని రౌడీ మూకల కనుసైగల్లో అక్రమంగా ఒకే చోట ఆరు బోర్లు వేసిన సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోక పోవడం వారి అవినీతికి నిదర్శనం. నిబంధనల ప్రకారం బోర్లు వేయాలంటే రెవెన్యూ అధికారులచే వాల్టా చట్టం కింద అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా అక్రమంగా బోర్లు వేయడం చట్ట విరుద్ధం. కూకట్ పల్లి మండలంలోని ఖైతలా పూర్ సమీపంలో గల 1007 సర్వేనెంబర్ లో దాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తోపాటు మరికొందరికి 36 ఎకరాల భూమి ఉంది. అయితే ఆ భూమి గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు కేసులో ఉంది. అయితే ఎన్నికల కోడ్ లో ఉద్యోగులు బిజీబిజీగా ఉండగా అక్రమ దారులు రౌడీల సహకారంతో ఒకే చోట ఆరు బోర్లు వేయడం విశేషం. ఈ విషయమై ఓ వర్గం వారు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించి నప్పటికీ పోలీసు అధికారులు ఏ మాత్రం సహకరించడం లేదని తెలుస్తోంది. గత ప్రభుత్వ హాయంలో అవినీతికి మరిగిన అధికారులు ప్రస్తుత ప్రభుత్వంలో సైతం అక్రమాలు జరిగినప్పటికీ పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. తమ భూమిలో అక్రమంగా ఆరు బోర్లు వేసారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా వాటిని సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమయ్యారు. అయితే పోలీస్ ప్రొటెక్షన్ కోసం రెవెన్యూ అధికారులు ఫిర్యాదుదారున్ని అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ప్రొటెక్షన్ కోరాల్సిందిగా సూచించారు. అక్రమంగా వేసిన బోర్లను సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు సుముఖంగా ఉన్నప్పటికీ పోలీసులు మాత్రం రెవెన్యూ అధికారులకు సహకరించక పోవడం పోలీసు అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. గత ప్రభుత్వంలో అధికారపక్షం వారికి పూర్తి మద్దతు తెలిపిన పోలీసు అధికారులు ప్రస్తుతం ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోక పోవడం బట్టి చూస్తే ఇంకా రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నారన్న సందేహం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేసి అక్రమంగా బోర్లు వేసిన వారిపై చర్యలకు ఆదేశాలు జారీ చేయాలని బాధితులు కోరారు.

# ప్రమాదంలో పాఠశాల భవనం

- పాఠశాల ఏర్పాటులు అనుమతించిన విద్యాశాఖ..!
- పాఠశాలను వ్యతిరేకించిన కాలనీవాసుల ధర్నా
- విద్యాశాఖ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలి




**నల్లకుంట, మే 30 (నిఘా న్యూస్):** తిలక్ నగర్ స్ట్రీట్ నెంబర్ -15లో జనవాసాల నడుమ నిబంధనలకు విరుద్ధంగా ఇండియన్ అకాడమిక్ హై స్కూల్ ప్రైవేటు పాఠశాల ఏర్పాటును బస్తీవాసులు వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగారు. ఈ మేరకు గురువారం పాఠశాలను ఏర్పాటు చేస్తున్న భవనం వద్ద తిలక్ నగర్ యంగ్ మేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, బస్తి మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు ఎస్.ఎస్.ప్రసాద్, జనార్దన్, శివ, శ్రీకాంత్, హరి, రాజమ్మ, రాధిక, మహేష్, సంతోష్, సందీప్, శ్రీనివాస్ తదితరులు మీడియాతో మాట్లాడుతూ తమ బస్తీలో 17ఇండ్లు ఉన్నాయని ఇంతకు ముందే ఒక ప్రైవేట్ స్కూల్ కూడా ఏర్పాటు చేశారని వారు పేర్కొన్నారు. ఆ స్కూల్ విద్యార్థులు వెళ్లడానికి రోడ్డు ఉందని, కానీ ఇప్పుడు ఏర్పాటు చేస్తామంటున్న ఇండియన్ అకాడమిక్ హై స్కూల్ కు ఎలాంటి ప్రత్యేక రోడ్డు లేదని తెలిపారు. బస్తీ డెడ్ ఎండ్ లో స్కూల్ ఏర్పాటు ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ పాఠశాల ఏర్పాటు వలన నిత్యం బస్తీలో ట్రాఫిక్ జామ్ అవుతుందని, ప్రస్తుత స్కూల్ బిల్డింగ్‌కు వెంటిలేషన్, ఫైర్ సేఫ్టీ , ప్లేగ్రౌండ్ వంటి సౌకర్యాలు ఏవీ లేదని చెప్పారు. రెసిడెన్షియల్ ఏరియాలో కమర్షియల్ కార్యక్రలాపాలు ఎలా నిర్వహిస్తారని వారు ప్రశ్నించారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అందరి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. విద్యాశాఖ అధికారులు ఎలా అనుమతి ఇచ్చారన్నారు. వెంటనే పాఠశాల ఏర్పాటును అడ్డుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు వాణి, రాణి, ధన్రాజ్, దీపక్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## తూర్పులో మళ్ళీ వెలగపూడిదే గెలుపు

- ఫలించనున్న నిర్మాత కంచర్ల కృషి
- వైసిపికి నాలుగోసారి నిరాశే



**విశాఖపట్నం, మే 30, (నిఘా న్యూస్):** రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మక మైన తూర్పు నియోజక వర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు ముచ్చటగా మూడు సార్లు గెలవడం తెలిసిందే. ఆయన గెలుపు నల్లేరు మీద నడక చందంగా వుందంటే అతిశయోక్తి కాదు. ఆయన మరోసారి విజయం సాధించి తూర్పు నియోజక వర్గం టీడీపీ కంచుకోట అని మరోసారి నిరూపించబోతున్నారు. ముఖ్యంగా ప్రముఖ నిర్మాత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత రావు వంటి కీలక నేతలు వున్న కారణంగా వెలగపూడి మరోసారి ఇక్కడ విజయ కేతనం ఎగుర వేస్తారు అన్న నమ్మకం సర్వత్రా నెలకొంది. వైసిపి తూర్పులో అక్కర మాని విజయ నిర్మల స్థానంలో విశాఖ ఎం.పీ. ఎం.వీ.వీ. సత్యనారాయణ ను నియోజక వర్గం సమన్వయ కర్త గా నియామకం చేసినపుడు వెలగపూడి కొంత కంగారు పడిన మాట వాస్తవమే. కానీ, ఇటు ఎం.వీ.వీ., అటు వైసిపి అధిష్ఠాన వర్గం వైఖరితో విసిగిపోయిన బలమైన సామాజిక వర్గం నాయకులు వంశీ కృష్ణ శ్రీనివాస్, అక్కర మాని విజయ నిర్మల వంటి నాయకులు టీడీపీలో చేరడంతో టీడీపీ తూర్పులో మరింతగా పుంజుకుంది. అలాగే, తూర్పులో మరో బలమైన నాయకుడు కంచర్ల అచ్యుత రావు వంటి నాయకుడు ని సైతం వొదులుకోవడం వైసిపి ఓటమికి పునాది వేసుకున్నట్టు అయిందని పలువురు విమర్శిస్తున్నారు.

## అనుమతుల్లేని విత్తనాల కంపెనీ సీజ్

### నకిలీ విత్తనాలను ల్యాబ్‌కు పంపిన ఏవో ఝాన్సీ



**మసాయిపేట్, మే 29 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన మాసాయిపేట గ్రామంలో చందాయిపేట చౌరస్తా సమీపంలో గల ఓ పరిశ్రమలో ఎలాంటి అనుమతులు లేకుండా వరి విత్తనాలను ప్రోసెసింగ్ చేయడంతో పాటు ప్యాకింగ్ చేసి నిలువ చేశారు. విశ్వాసనీయ వర్గాల సమాచారం మేరకు ఇన్చార్జి ఏవో. ఝాన్సీ తనిఖీలో పరిశ్రమలో అనుమతులు లేకుండా నిర్మించిన ప్రాసెసింగ్ యంత్రాలతో పాటు ఎలాంటి అనుమతులు లేకుండా ప్యాకింగ్ చేసి నిల్వచేసిన విత్తనాల బస్తాలు ఉన్నాయి దీంతో పరిశ్రమను సీజ్ చేశారు. జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ జిల్లా అధికారికి సమాచారం ఇస్తానని ఝాన్సీ తెలిపారు. విత్తనాల నాణ్యతను పరిశీలించడానికి విత్తనాలు సేకరించామని ఒక ప్రకటనలో తెలిపారు.

## లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులు

### లొంగిపోయేందుకు సిద్ధంగా ఉన్న మావోయిస్టులు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం, మే 30 (నిఘా న్యూస్):** ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ఏటూర్ నాగారం,మహాదేవపూర్ ఏరియా కమిటీ సభ్యుడైన కోవాసి గంగా అలియాస్? మహేష్ అలియాస్? జనార్ధన్, అతడి భార్య సోడి ఉంగి అలియాస్? ఝాన్సీ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంజూరైన రివార్డులను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా అందజేశారు. వీరిద్దరూ నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో ఏరియా కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరికి ఒక్కొక్కరిపై నాలుగు లక్షల రూపాయల రివార్డును ప్రకటించింది.లొంగిపోయిన వీరిద్దరికీ ప్రభుత్వం తరఫున రావాల్సిన రివార్డు నగదును ఎస్పీ రోహిత్ రాజు అందజేశారు. జిల్లా పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోయిన మావోయిస్టులకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసంతో పాటు ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. నిషేధిత మావోయిస్టు పార్టీలో పనిచేసే చాలా మంది సభ్యులు లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

## స్ట్రాంగ్ రూమ్ కు రెండు కిలోమీటర్ల పరిధిలో రెడ్ జోన్

### ఖచ్చితంగా నిబంధనలు పాటించాలి : జిల్లా ఎస్పీ రాధిక



**శ్రీకాకుళం, మే 30 (నిఘా న్యూస్):** జూన్ 4వ తేదిన సార్వత్రిక ఎన్నికలు ఓట్లు లెక్కింపు ప్రక్రియ జరుగనున్నదనేపధ్యంలో ఎచ్చెర్ల శ్రీ శివాని ఇంజినీరింగ్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూము చుట్టు పక్కల పరిశీర ప్రాంతాలు రెండు కీలో మీటర్ల వరకు రెడ్ జోన్ గా అమలు చేస్తున్నట్లు శ్రీకాకుళం జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 8అసెంబ్లీ నియోజకవర్గాలు, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి జూన్ 4వ తేదిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఎచ్చెర్ల శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ నందు జరగనున్నది. సదురు నిర్దేశించిన పరిసర ప్రాంతాల నుండి చుట్టు పక్కల రెండు కిలోమీటర్ల పరిధి వరకు రెడ్ జోన్ (నో ఫ్లయింగ్ జోన్) గా ప్రకటించారు. కావున సదరు రెడ్ జోన్ ప్రాంతంలో డ్రోన్స్ గాని, బెలూన్స్ ఎగురవేయట నిషేధించడమైనది అని ఎస్పీ పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక తెలిపారు.

## పోర్టులో పర్యావరణ వారోత్సవాలు



**విశాఖపట్నం, మే 30 (నిఘా న్యూస్):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వారోత్సవాలను విశాఖపట్నం పోర్టు ఆథారిటీలో గురువారం ఘనంగా ప్రారంభించారు. పోర్ట్ చైర్ పర్సన్ అంగముత్తు ఆధ్వర్యంలో పోర్టు పరిసర ప్రాంతాల్లో కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటారు. రానున్న రోజుల్లో 10 లక్షల మొక్కలను నాటాలని పోర్టు లక్ష్యాన్ని నిర్దేశించుకుందని అంగముత్తు తెలిపారు.

## నిరుద్యోగులను నిండా ముంచిన

# ఆన్ లైన్ చీటర్

- రూ.60 స్మార్ట్‌ఫోన్ ఉంటే వారంలో లక్షలు సంపాదించుకోవచ్చు
- అమాయకుల జీవితాలతో యూట్యూబర్ చెలగాటం
- పోలీసులు భరోసా కల్పిస్తే ఫిర్యాదులకు సిద్ధం






**కారేపల్లి, మే 30 (నిఘా న్యూస్):** కారేపల్లి రోజురోజుకు పెరుగుతున్న ఆధునిక టెక్నాలజీ వాడుకుంటూ ఓ యువకుడు ఏజెన్సీ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకుల నుంచి వేల రూపాయలు దండుకుంటూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్న వైనం ఇటీవల సోషల్ మీడియా ద్వారా తెరపైకి వచ్చింది. అమాయక ప్రజలను మారుమూల ప్రాంతంలో పుట్టిన ఓ యువకుడు ఎలాగైనా కోటేశ్వరుడు కావాలని కలలుగన్నాడు. ఆ కల ఏడు సంవత్సరాలలో సుసాధ్యం చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు మొదటగా ఇతర దేశ అమ్మాయిలను ట్రేస్ చేయడం వారి వద్ద నగదు వసులకు పాల్పడి జైలుకు వెళ్లి నిందె మోపబడిన వ్యక్తి బయటకు రాగానే యూట్యూబ్ స్టార్ అయ్యాడు. అమాయక నిరుద్యోగులను జీవితాలతో చెలగాటం ఆడి ఎలాగైనా డబ్బుసంపాదించాలనుకున్నాడు. ఈ క్రమంలో యూట్యూబ్ లో ఓ యాడ్ రూపంలో 60 రూపాయలు ఓ స్మార్ట్ ఫోన్ ఉంటే వారంలో లక్షలు సంపాదించవచ్చని, ఎవ్వరైనా ఇన్వెస్ట్మెంట్ లేకుండా ఈ బిజినెస్ స్టార్ట్ చేసుకోవచ్చు, ఒక 18 వేలు ఎకౌంట్లో వేస్తే ఆన్ లైన్ తరగతులు ద్వారా బిజినెస్ ఎలా చేయాలో నేర్పిస్తానని సుమారు 788 మంది నిరుపేద విద్యార్థులు, నిరుద్యోగుల వద్ద కోట్ల రూపాయలు వసూళ్లకు పాల్పడ్డాడని ఈ మధ్యకాలంలో యూట్యూబ్ లో ఓ బాధితుడు పోస్టింగ్ చేసిన వీడియో బాగా వైరల్ గా మారింది. ఆ అమౌంట్ పంపించిన ఏ విద్యార్థి కూడా బిజినెస్ చేసుకునే క్లాసులు చెప్పలేదని. ఏరోజు ఆన్లైన్ క్లాసులో కూర్చున్న సారు పెళ్లికి వెళ్లారు. సారు బిజీగా ఉన్నారు అని మెసేజ్ పెట్టడం తప్పితే ఏ రోజు కూడా వారంలో లక్షలు ఎలా సంపాదించాలో నేర్పించలేదని, డబ్బులు సంపాదించుకోవాలని ఆశ పుట్టించి, నిరుద్యోగుల వద్ద నుండి వసూళ్లకు పాల్పడుతున్నాడని విద్యార్థులు రోదించారు. ఇలా ఎందరో విద్యార్థులను నిరుద్యోగులను యూట్యూబ్ ద్వారా కోట్ల రూపాయలు స్కామ్ చేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తనకు పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని ఎంపీపీ జడ్పిటిసి ఎమ్మెల్యే, అంతకంటే పై స్థాయి వారు తన వెంట ఉన్నారని, నిరుద్యోగులను, విద్యార్థులను బెదిరించడంతో ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావడం లేదని తెలిసింది. గతంలో 'ఓకే సాయి'పై ఎన్నో కేసులు ఉన్నా ఇంటిలిజెన్సీ అధికారులు తనపై ఓ కన్నేసి ఉంచకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఏడు సంవత్సరాల క్రితం మోటార్ సైకిల్ లేని యూట్యూబర్ స్కామర్ నేడు లక్షల కోట్లకు చేరడం పట్ల స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. ఎందరో నిరుద్యోగులను, ఎందరో నిరుపేద విద్యార్థులను పార్ట్ టైం జాబ్ అంటూ వారం రోజులలో లక్షలు సంపాదించుకోవచ్చని మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్న ఓకే సాయి వివరాలు ఇలా ఉన్నాయి. కథనం రాస్తే మీ పై భరోసాతో ముందుకొచ్చి పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని బాధితులు నిఘా న్యూస్ కారేపల్లి ప్రతినిధికి వివరించారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు వందల కోట్లు కుంభకోణం చేస్తున్న ఓకే సాయి పై విచారణ చేపట్టి నష్టపోయి బెంగళూరులో హైదరాబాదులో ఇతర రాష్ట్రాలలో తెలంగాణలో ఉన్న విద్యార్థులు. కాపాడాలని బాధిత విద్యార్థులు నిరుద్యోగులు, పోలీస్ అధికారులను వేడుకుంటున్నారు.. పోలీస్ నిఘా యంత్రాంగం రంగంలోకి దిగితే గుట్టు రట్టు కావడం ఖాయం.



భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణతో కలిసి అయోధ్యలోని శ్రీ బాల రాముని దర్శనం చేసుకున్న బొక్క బాల్ రెడ్డి తదితరులు.
- రాజేంద్రనగర్, 30 (నిఘా న్యూస్):






Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com